తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు అడ్వర్టైజ్మెంట్స్ మరియు వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ
TELANGANA SHASANA SABHA
తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 208 | ఎడిటర్ పాలగోని రాజేష్ | 12 ఆదివారం జనవరి 2025 | పేజీలు 8 వెల 4


# నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన




**పలు నమూనాలు పరిశీలించిన సిఎం**
**ఉస్మానియాపై అధికారులతో సమీక్ష**
**కార్పోరేట్‌కు దీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం**
**ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం**

6

హైదరాబాద్,జనవరి11 ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు.

# భూభారతితో సమస్యలకు చెక్

**-కెసిఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు**
**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



నల్గొండ,జనవరి11
ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు.

4



# సంక్రాంతి ఛార్జీల దోపిడీని సహించం

**ప్రైవేట్ ట్రావెల్స్‌కు మంత్రి పొన్నం హెచ్చరిక**


4

# కెటిఆర్ లొట్టపీసు భాషను ప్రజలు గమనిస్తున్నారు

**-ఫార్ములా కేసులో అవినీతి అన్నది ఎసిబి, ఇడి తేలస్తాయి**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

7





# అయోధ్య రామ మందిరానికి తొలి వార్షికోత్సవం

**ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ**

న్యూఢిల్లీ,జనవరి 11 (ఆర్ఎన్ఎ): అయోధ్యలో కొత్త నిర్మించిన రామ మందిరంలో రామ్‌లల్లాను ప్రతిష్టాపన చేసి ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గ్రీటింగ్స్ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేస్తూ.. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం నిలుస్తుందని ఆయన అన్నారు. ఎన్నో శతాబ్దాల త్యాగాలు, పోరాటాల ద్వారా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. నూతన భారత్‌ను నిర్మించే అంశంలో ఈ దివ్య, భవ్య అయోధ్య రామాలయం దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు.

# నేటినుంచి పరేడ్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్

**పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి జూపల్లి**



హైదరాబాద్,జనవరి11( ): సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఈ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు. ఇండోనేషియా, శ్రీలంక, నేపాల్, స్కాట్‌లాండ్, మలేషియా, ఇటలీ, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ సహా మొత్తం 50 దేశాలకు చెందిన దాదాపు 150 మంది ప్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఫెస్టివెల్ ఉంటుందన్నారు. గ్రామాల్లో కూడా సంస్కృతి, సంప్రదాయాలు పెంపొందించేలా పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రాచీన కట్టడాలను, దేవాలయాలను పరిరక్షించాల్సి ఉందన్నారు. తెలంగాణ టూరిజం అందుకు తోడ్పాటును అందిస్తుందన్నారు

# కబ్జా భూమల్లో దివ్యాంగుల కాలనీ కట్టాలి: బండి



సిరిసిల్ల,జనవరి11
ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు కొంపలు ముంచారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపణలు చేశారు. కబ్జా భూములను స్వాధీనం చేసుకొని దివ్యాంగులకు కాలనీ కట్టాలని డిమాండ్ చేశారు. రాజన్నసిరిసిల్ల పర్యటనలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇష్టాను రీతిన మాట్లాడితే సమాజం గుర్తించదని, పదవి ప్రజలు పెట్టిన భిక్ష అని బండి సంజయ్ తెలిపారు. ధరణితో ఓ కుటుంబం లాభపడిందని, కబ్జా భూములు స్వాధీనం చేసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేయొద్దని ఆయన కోరారు. ఈ విషయంలో మా సహకారం ఉంటుందని బండి స్పష్టం చేశారు.

# ఆదివాసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి

**-ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అభివృద్ధికి వినియోగిస్తాం**
**-సాగర్ ఆదివాసీ సభలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**



నల్లగొండ,శాసనసభ:ఆదివాసీల కోసం చట్టాలు చేసి వాటిని అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇక, చట్టాలను అమలు చేయించుకునే బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తూచా తప్పకుండా అమలు చేసే బాధ్యత నాది అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టే.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు అవుతుంది.. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷%-%లాన్ నిధులను పకడ్బందీగా ఖర్చు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడిరచారు.

# జాతిని జాగృతం చేసిన స్వామి వివేకానంద !

శనివారం 11-1-2025

భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి స్వామి వివేకానంది. ఆయన ఎప్పుడూ యువతను మేల్కొల్పుతూనే ఉంటారు. ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు. భారతదేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని. యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు. అందుకే 'డబ్బు లేని వాడు కాదు జీవితంలో ఒక ఆశయం అంటూ లేని వాడు అసలైన పేదవాడు అంటారు'వివేకానంద. ఆయన ఎప్పుడు కూడా 'గొర్రెలలా కాదు సింహంలా ధైరంగా బ్రతకమని' దేనికి భయపడవద్దని అంటారు. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన కొంతమంది యువకులను నాకు అప్పగిస్తే ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను' అని స్వామిజీ తరచూ అనేవారు. మన దేశంలో యువత మనసులో స్ఫూర్తి నింపినవారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయన పుట్టినరోజు జనవరి 12 ను 'నేషనల్ యూత్ డే' గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్ధేశం చేశారు. జీవితం నిరాశ నిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయ భ్రాంతులకు గురైనపుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్ళి ఏమిచెయ్యాలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నపుడు ఒక్కసారి స్వామి వివేకానందకి సంబందించిన పుస్తకాలు, సూక్తులను చదవండి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగు తుంది. జీవితానికి అసలైన అర్ధం తెలుస్తుంది. నిద్రాణమై ఉన్న భారత జాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు, యుగ పురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారు. అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేయడం ద్వారా భారత కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద. యువత తమ తెలివితేటలతో ఆధునిక భారత నిర్మాణానికి పూనుకోవడం ద్వారానే ఆయనకు నివాళి అర్పించగలదు.. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని వాగ్దాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఆయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. తిరిగి భారత దేశం వచ్చిన వివేకానంద రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ఇంతటి ఘనత సాధించిన స్వామి వివేకానంద కేవలం ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా ప్రకటించింది. వివేకానందుడు తన సందేశంలో భారతదేశ మత సామరస్యాన్ని గురించి, వైవిధ్యాన్ని గురించి వివరించాడు. ప్రాచీన కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో దాడులు ఎదుర్కొన్న నుంచి ఇజ్రాయెలీలు, పార్సీలు వంటివారిని స్వీకరించి హృదయాలకు హత్తుకున్న భారతదేశానికి చెందినవాడినని గర్విస్తున్నానన్నాడు. వివిధ మార్గాల ద్వారా సాగిన మానవులంతా భగవంతుణ్ణి చేరుకుంటారని చెప్పే హిందూ సూక్తులను, భగవద్గీత శ్లోకాన్ని ప్రస్తావించాడు. చారిత్రకంగా ఎన్నో నాగరికతలు, దేశాలను నాశనం చేసిన మూఢభక్తి, మతతత్వాలను సర్వమత సమ్మేళనం దూరం చేస్తుందని విశ్వసిస్తున్నట్టు చెప్పాడు. తరవాత రామకృష్ణ పరమహంస సాహచర్యలో జీవితం గడిపాడు. రామకృష్ణ

పరమహంస నుంచి నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నాడు. అలా చదువుకుంటూనే మెల్లగా సన్యాస మార్గంలోకి నడిచాడు. కుటుంబ కష్టాలను ఈదుస్తున్న సమయంలోనే 1886లో రామకృష్ణ పరమహంస మరణించారు. రామకృష్ణులవారు చనిపోయిన తరువాత ఆయన శిష్యులందరూ కలిసి ఒక మఠాన్ని ఏర్పాటు చేసుకుని అందులో ఉండేవారు. వాళ్ళకి నరేంద్రుడు నాయకుడిగా ఉండేవారు. కొంతకాలం తరువాత వివేకానంద దేశమంతటా పర్యటించాలనుకున్నారు. భారతదేశమంతటా ప్రయాణించి భారతీయుల స్థితిగతులను ప్రత్యక్షంగా చూసారు.ఆ సమయంలో పేదవాళ్ళ పరిస్థితి చూసి చలించి పోయారు. భారత దేశం బానిసత్వంలో మగ్గిపోవడానికి, మూఢనమ్మకాలే కారణమని గుర్తించారు. భారతదేశంలోని వివిధ మతాలను వాటి తత్వాలలను అర్ధం చేసుకున్నారు. భారతీయ ఆద్యాత్మిక సందేశాన్ని ఇతర దేశాలకు అందించాలనుకున్నారు. అలా దేశమంతా పర్యటిస్తూ చివరికి కన్యాకుమారి చేరుకున్నారు. అక్కడ సముద్రంలో కొంత దూరంలో కనపడుతున్న ఒక చిన్న కొండ లాంటి ప్రదేశానికి ఈదుకుంటూ వెళ్లి అక్కడ మూడు రోజుల పాటు ధ్యానం చేసారు. ఆ ధ్యానంలో తాను ఇన్ని రోజుల నుండి చుసిన వాటిని స్పష్టంగా అర్ధం చేసుకున్నారు. పాశాత్య దేశాలకు వెళ్లి భారతదేశపు గొప్పతన్నాని చాటాలని అలాగే తిరిగి వచ్చిన తరువాత నిరాశ నిస్పృహలతో నిండిపోయిన భారతీయులను మేల్కొలపాలని నిర్ణయించు కున్నారు. అయితే చికాగో లో జరగబోయే సర్వమత మహా సభలకు వెళ్లాలని, అక్కడ భారతదేశ గొప్పతన్నాని, ఆధ్యాత్మికను చాటి చెప్పాలనుకున్నారు. అలా షికాగో ద్వారా భారత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారు. 1893 సంవత్సరం సెప్టెంబర్ 11 న తేదీన ప్రారంభమయ్యాయి. ఇతర మతాలకు చెందిన గొప్ప గొప్ప వాళ్ళందరూ.. సూటు బూట్లతో రెడీ అయ్యి ఉంటారు. కానీ వివేకానంద దుస్తులు, వేషధారణ చూసి ఆయన్ని ఎవరూ కూడా గౌరవించలేదు. చులకనగా చూస్తారు. సభలో ఒక్కొక్కరుగా లేచి వాళ్ళ మతాల గొప్పతనం గురించి మాట్లాడుతుంటారు. చివరగా స్వామి వివేకానంద వంతు రానే వచ్చింది. స్వామిజి నిల్చుని గంభీరమైన గొంతుతో 'అమెరికా దేశపు సోదర సోదరీ మణులారా' అని పలకరించే సరికి ఆ ఒక్క పిలుపికి సభలో ఉన్న 4000 మందికి పైగా జనం లేచి 2 నిమిషాల పాటు ఆగకుండా చప్పట్లు కొట్టారట. అప్పటి వరకు అందరు 'లేడీస్ అండ్ జెంటిల్ మెన్' అంటూ స్పీచ్ మొదలు పెట్టారు కానీ వివేకానంద సోదర సోదరీమణులారా అని పలకరించేసరికి ఆ పిలుపులో ఆత్మీయత వాళ్ళ హృదయాలను తాకింది. ఏ స్వార్ధం లేని పిలుపుకి కొంతమంది కన్నీరు కూడా కార్చారు. ఆ చప్పట్ల శబ్దం ఆగిన తరువాత ఆయన భారతదేశ గొప్పతనం గురించి మన దేశంలో ఆధ్యాత్మికత, సనాతన దర్మం, సంస్కృతి, సంప్రదాయాల గురించి ప్రసంగించారు. దానితో సభ మొత్తం చప్పట్లతో మారుమోగిపోయింది. సభలో ఉన్న మేధావులు, గొప్ప గొప్ప వాళ్లంతా తమ స్థాయిని కూడా మర్చిపోయి చిన్న పిల్లల్లా ఎగబడుతూ స్టేజి వద్దకు వచ్చి స్వామిజీకి షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అప్పటి వరకు భారత దేశం అంటే, మూఢ నమ్మకాలతో, చెట్లకు పుట్లకు పూజలు చేసే ఒక అనాగరికమైన దేశం అనే భావన ఉన్న వాళ్లందరికీ భారత దేశం పట్ల ఉన్న అపోహలను తొలగించారు. గౌరవం కలిగేలా చేసారు. భారత దేశపు స్థాయిని పెంచారు. ఆ తరువాత కూడా చాలా కాలం పాటు దేశమంతా పర్యటిస్తూ ప్రసంగాలు చేస్తూ, రామకృష్ణ మఠాన్ని అభివృద్ధి చేస్తూ వచ్చారు. 1902 సంవత్సరం జులై 4 తేదీన రాత్రి 9 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.

# మహాకుంభమేళా విశిష్టత వేరు

## త్రివేణి సంగమంలో స్నానాలు పరమపవిత్రం

ప్రయాగరాజ్,జనవరి11

మహాకుంభ మేళా..12 సంవత్సరాలకోసారి వచ్చే హిందువుల మహా సమ్మేళనం. ఇది ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్, హరిద్వార్, నాసిక్, ఉజ్జయినలలో మహాకుంభ మేళా నిర్వహిస్తారు.. జనవరి 13 సంక్రాంతి రోజు ప్రారంభమై ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహాకుంభ మేళాకు దేశ విదేశాల నుంచి 40 కోట్ల హిందువులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ హిందూ మహా సమ్మేళనానికి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు..గంగా, యమునా , సరస్వతి నదుల సంగమం అయిన త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు చేస్తారు. 2025 మహాకుంభమేళా 20258 మహా కుంభమేళా అన్ని కుంభమేళాలలో అత్యంత పవిత్రమైనది. ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. ప్రత్యేకమైన ఖగోళ పరిణామాలు జరిగే గొప్ప కార్యక్రమంగా భావిస్తున్నరు. దాదాపు 400 మిలియన్ల మంది సందర్శకులు, హిందువులు వస్తారని తెలుస్తోంది. ఇది సాధారణ కుంభమేళా కంటే చాలా ఎక్కువ. 2025 మహాకుంభమేళా లాంటిది తిరిగి 2169 వరకు జరగదు. ఈకుంభ మేళాలో పాల్గొని భక్తులకు మంచి అనుభూతిని కలిగిస్తుందని మేళా నిర్వాహకులు చెబుతున్నారు.జ్యోతిష్య శాస్త్ర కారకాలు, ముఖ్యంగా గురు గ్రహం, సూర్యుని స్థానాలు ఈ పవిత్రమైన పండుగ సమయాన్ని నిర్ణయిస్తాయని చెబుతున్నారు. ఈ మహా కుంభమేళా సమయంలో స్నానం చేయడం వల్ల పాపాలు తొలగిపోయి మోక్షం లభిస్తుందని భక్తులు నమ్ముతారు. జనవరి 13 పౌష్ పూర్ణిమతో ప్రారంభమై ఫిబ్రవరి 26 మహా శివరాత్రితో ముగస్తుంది. మహా కుంభమేళా ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించ బడుతుంది.ఇది అత్యంత పవిత్రమైనది. పూర్ణ కుంభమేళా: నాలుగు ప్రదేశాలలో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. అర్ధ కుంభమేళా ప్రయాగ్‌రాజ్ ,హరిద్వార్‌లలో ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. మాఘ మేళా: మాఘ మాసంలో (జనవరి--ఫిబ్రవరి) ప్రయాగ్‌రాజ్‌లో సంవత్సరానికోసారి జరుగుతుంది.

## వాతావరణంలో మార్పులు మరోమారు తుఫాన్ పరిస్థితులు

విశాఖపట్టణం,జనవరి11

సంక్రాంతి ముందు వాతావరణం మబ్బుగా ఉంటుంది. చలికూడా తీవ్రంగానే ఉంటుంది. అయితే రాబోయే కొద్ది రోజుల్లో.. అంటే సంక్రాంతి పండుగ తర్వాత తుఫాన్ ఏర్పడే అవకాశం ఉందని కేరళ వాతావరణ శాఖ స్పష్టం చేసింది. కేరళ వాతావరణ శాఖ రిలీజ్ వెదర్ రిపోర్టులో ఈ మేరకు వివరించింది. ఈ నెలాఖరులో బంగాళాఖాతంలో, హిందూ మహా సముద్రంలో తుఫాన్ ఏర్పడే సూచనలు ఉన్నాయని.. అందుకే వాతావరణంలో విపరీతమైన మార్పులు అని వెల్లడించింది. ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో కొన్ని రోజులుగా వేడి వాతావరణం ఉందని.. సంక్రాంతి పండక్కి చలిగాలులు వీస్తాయని వెల్లడించింది. కేరళ వాతావరణ శాఖ నివేదికల ప్రకారం.. బంగాళాఖాతం, హిందూ మహాసముద్రంలో రానున్న వారం రోజుల్లో అల్పపీడనం ఏర్పడ నుందని.. ఇది బలపడి వాయుగుండంగా మారనుందని తెలిపింది. ఈ అల్ప పీడన ప్రభావంతో జనవరి 12, 13 తేదీలలో కేరళలో ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుండటంతో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, వేటకు వెళ్లొద్దని సూచించింది. కేరళ,- కర్ణాటక, లక్షద్వీప్ తీరాల్లో చేపల వేటకు ఎలాంటి అంతరాయం ఉండదని కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి బంగాళాఖాతం దానిని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలలో గంటకు 35 నుండి 45 కి.మీ వేగంతో కూడిన బలమైన గాలులు వీస్తాయని.. దీని ప్రభావంతో కేరళ, తమిళనాడులో అక్కడకక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది వెదర్ డిపా÷-టం÷-మెంట్. అలాగే, 11, 12వ తేదీన దక్షిణ తమిళనాడు తీరం, గల్ఫ్ ఆఫ్ మన్నార్‌లోని కన్యాకుమారి ప్రాంతంలో గంటకు 35 నుండి 45 కిమీ వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్ప పీడనం సంక్రాంతి పండుగ లోపు బలపడి వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని.. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వాయుగుండం తీవ్రమై తుఫాన్ గా మారే అవకాశం ఉందని కేరళ వాతావరణ శాణ అంచనా వేసింది.

# నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

### -డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

### -అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు

నల్లగొండ, జనవరి 11

అక్రమ వసూళ్లు, కిందిస్థాయి సిబ్బంది వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలపై నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు పడింది. గంజి కవితను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత స్థానంలో శ్రీనివాస్ రావుకు పోస్టింగ్ ఇచ్చారు. సమగ్ర విచారణ అనంతరం కవితపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్రమాలు, వసూళ్లకు పాల్పడుతున్నారని కవితపై ఆరోపణలు ఉన్నాయి. సొంత సిబ్బంది నుండి సైతం భారీగా వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత 15 రోజులుగా కవిత అక్రమాలపై రాష్ట్ర నిఘా విభాగం దృష్టి పెట్టింది. రేషన్, గుట్కా మాఫీయా నుంచి అక్రమ వసూళ్లు, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్దారణ అయినట్లు సమాచారం. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలుపంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత షాడో టీమ్ పైనా విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారుల విచారణలో విస్తుపోయే నిజాలు వెల్లడవుతున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాకు 2017 సంవత్సరంలో డీఎస్పీ కేడర్ అధికారిగా పోస్టింగ్‌పై వచ్చిన గంజి కవిత ఏడేండ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్లకుండా తన పలుకుబడిని ఉపయోగించి తిష్ఠ వేశారు. ఈ క్రమంలో అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఇతర పోలీస్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు మూడు నెలలకు ఒక అధికారిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు రిపోర్ట్‌లు ఇస్తూ తాను నిజాయితీ గల అధికారిగా వారిని నమ్మించి మన్ననలు పొందుతున్నారని లేఖలో పేర్కొన్నారు. నల్లగొండ, సూర్యాపేట రెండు జిల్లాలకు ఉన్నతాధికారిగా ఉంటూ ప్రభుత్వం నుంచి పోలీస్ సిబ్బందికి వచ్చే అలవెన్స్‌లు, ఇతర గ్రాంట్లను వారికి ఇవ్వకుండా కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఇంటెలిజెన్స్ శాఖ నుంచి జిల్లాకు ప్రతి నెలా రూ. 35 వేలు ఎస్ఆర్ రూపంలో రెండు జిల్లాలకు కలిసి రూ.70 వేలు కేటాయిస్తుండగా, గత ఐదు సంవత్సరాల నుంచి సిబ్బందికి ఇవ్వకుండా ఆ అధికారే తీసుకుంటున్నట్లు సమాచారం. నాలుగు సంవత్సరాల క్రితం సదరు ఆఫీసర్‌కు బిడ్డ పుట్టడంతో పుట్టిన రోజు సందర్భంగా ఏటా నాలుగు తులాల చొప్పున ఇప్పటివరకు పదహారు తులాల బంగారం రెండు జిల్లాల సిబ్బంది నుంచి వసూలు చేసినట్లు లేఖలో ఆరోపించారు.

# ప్రశ్నిస్తే జైలుకెళ్లాలా..?

### ప్రజాస్వామ్యంలో సీఎం రేవంత్ చర్యలు సబబు కాదు : మాజీ మంత్రి దయాకర్‌రావు

జనగామ, జనవరి 11

సీఎం రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యంతో మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అక్రమ అరెస్టు చేసిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ను శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం అయిన కొడంగల్‌లోని లగచర్లలో అమాయక గిరిజన రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డిది మొదటి నుంచి కక్షసాధింపు ధోరణి అని విమర్శించారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి దుర్మార్గమైన పాలన చూడలేదని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కొండాపురంకు చెందిన కాంగ్రెస్ గిరిజన నాయకుడు శ్రీనివాసు తన భార్య కాపురానికి రావడం లేదంటూ పీఎస్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంలో శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు పీఎస్‌లో అక్రమంగా కొట్టించడంతో తాను ఒంటిపై పెట్రోల్ పోసుకున్నట్లు డెత్ స్టేట్మెంట్ ఇచ్చినా కూడా ఇంతవరకు దానిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తొర్రూరుకు చెందిన ఓ గిరిజన యువకుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేసి ఇటీవల ప్రభుత్వ నుంచి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు ఆ యువకుడిని రెండు రోజులపాటు పీఎస్ లో పెట్టి కొట్టించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్టు రాజ్ కుమార్ కూడా కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో అనుకూలంగా పనిచేసిన వ్యక్తి. ప్రస్తుతం అతను ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా తన ఛానల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు ధోరణిలో ఆ జర్నలిస్టుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. రాజ్ కుమార్ పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును విత్ డ్రా చేసుకొని వెంటనే అతడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

### -లారీని ఢీకొట్టిన బస్సు...అక్కడికక్కడే ముగ్గురు మృతి

మహబూబ్‌నగర్, జనవరి 11

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భూరెడ్డిపల్లి వద్ద జరిగిన ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రోడ్డుపై వేగంగా వెళ్తున్న కారు టైర్ బరస్ట్ కావడంతో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. అప్రమత్తమైన లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. ఆ వెనకాల వస్తున్న బస్సు లారీని బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది.

# సొంతూళ్లకు పయనమవుతున్న నగరవాసులు

### -టోల్ ప్లాజా బారులుతీరుతున్న వాహనాలు

హైదరాబాద్, జనవరి 11

: సంక్రాంతి పండుగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు నగరవాసులు పయనమవుతున్నారు. దీంతో ప్రధాన రహదారులైన విజయవాడ, గుంటూరు వైపు వెళ్లే రహదారులు వాహనాలకు కిక్కిరిసిపోయాయి. హైదరాబాద్ - విజయవాడ రహదారిపై ట్రాఫిక్‌ను పోలీసులు నియంత్రిస్తున్నారు. ఈ మార్గంలో ఉన్న పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. ఫాస్ట్ ట్యాగ్ స్కానింగ్ ఆలస్యంగా అవుతుండటంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. 12 టోల్ బూత్‌ల ద్వారా ఆంధ్రప్రదేశ్ వైపునకు వాహనాలను పంపిస్తున్నారు. అయితే హైదరాబాద్ నుంచి విజయవాడ వైపునకు ప్రతి సెకన్‌కు 4 వాహనాలు వెళ్తున్నాయి. అంటే పంతంగి టోల్ ప్లాజా వద్ద గంటకు 900 వాహనాల్ ఏపీకి వెళ్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇక హైవేపై ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. వాహనాలను ఒక క్రమపద్ధతిలో ముందుకు పోనిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే ట్రాఫిక్‌ను క్లియర్ చేసే విధంగా అక్కడక్కడ భారీ క్రేన్లను అందుబాటులో ఉంచారు.

# కృష్ణుడి సేవలో తరించిన గోదాదేవి

## -విగ్రహరూపంలో స్వామిని పరిణయామాడిన మహాసాధ్వి
## -సంక్రాంతిక ఇముందు ఏటా గోదా కళ్యాణం ప్రత్యేకం

శ్రీరంగం,జనవరి11
: మిగిలిన దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి, ఆ ఆచరించిన దాన్ని మన దాకా ఆచరించేట్టుగా చేసింది అందుకే 'పాడియరుళవల్ల పల్-వళై యాయ్' అని అంటుంటాం కదా. తాను ఆచరించిన దాన్ని ఎంతో కాలం దాక ఆచరించగలిగేట్టుగా ప్రబంధాన్ని అందించింది. అది గోదాదేవి గొప్పతనం. ఇది వరకు ఇలాంటి వ్రతాన్ని గోపికలు చేసారు కానీ వారు తరువాతి వారికి ఏమి అందించలేదు శ్రీకృష్ణుని అనుభవాన్ని పొంది ఊరుకున్నారు. గోదాదేవి ఒక్కో పాటలో మనం ఏం తెలుసుకోవాలి, ఎలా తెలుసుకోవాలి, ఎలా ఆచరించాలో చెప్పింది. సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుణ్ణి తనవంటి కదిలే రూపంలోనే వివాహ మాడారు వారి అవతారాల్లో. కానీ గోదా దేవి మానవకన్యగా ఉంటూ
విగ్రహ స్వరూపుడైన రంగనాథున్ని వివాహమాడింది. తన ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి యొక్క గొప్పతనం. మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని, అది దైవమని విశ్వసించి, మనం చెప్పినట్లుగా మనం పిలిచినట్లుగా అది కదల గలుగుతుంది, పలకగలుగుతుంది అనే విశ్వాసాన్ని ఆండాళ్ తల్లి నిరూపించి చూపించింది. 'ఉలగనిల్ తోత్రమాయ్ నింద్ర శుడరే తుయిలెరాయ్', అంది అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేట్టుగా విగ్రహరూపంలో ఉండే భగవంతుడా! ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావము అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. అంతే కాదు స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్బంధించి, బంధించి, ఆయన్ని పొందింది. అందుకే ఎక్కడో శ్రీవిల్లిపుత్తూరులో ఆంఢాళ్ ఉంటే, శ్రీరంగంలో ఉన్న స్వామి స్పందించి అర్చకులని, రాజుని అమ్మని తీసుకురమ్మని ప్రేరేపించి రప్పించుకున్నాడు. విగ్రహంలో ఉన్న స్వామితో వివాహమని తెలియగానే జనాలు తండోపతండాలుగా తరలి వచ్చి ఆశ్చర్యపోయినందుకే ఆ వీధికి చిత్రవీధి అనే పేరు ఏర్పడిపోయింది. తరువాత వీది ఉత్తరవీది, అక్కడ ఉన్న స్వామి అమ్మని వివాహమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు. మానవకన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవ మూర్తిగా మలచి తానూ ఉత్సవ మూర్తిగా కలిసి ఉన్నాడు. తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరులో విష్ణుచిత్తుడనే భక్తుడు ఉండేవాడు. ఈ విల్లిపుత్తూరులోనే శ్రీకృష్ణుడు, మర్రి ఆకు మీద తేలియాడుతూ లోకాన్ని రక్షించాడని నమ్మకం. అందుకే ఇక్కడి ఆలయంలోని ప్రధాన దైవం ఆ చిన్నికృష్ణుడే. విష్ణుచిత్తుడు నిత్యం ఆ కృష్ణునికి పుష్పమాలలని అర్పిస్తూ ఉండేవాడు. ఆయనను విష్ణుభక్తులైన ఆళ్వారులలో ఒకరిగా ఎంచి, ఆయనకు పెరియాళ్వారు అంటే - పెద్ద ఆళ్వారు అన్న గౌరవాన్ని కూడా అందించారు. అలాంటి పెరియాళ్వారు ఒకసారి తులసి మొక్కల కోసం పాదులు తీస్తుండగా ఒక పాప కనిపించింది. ఆమెను సాక్షాత్తూ భగవంతుని ప్రసాదంగా భావించి ఆమెను పెంచుకోసాగాడు విష్ణుచిత్తుడు. ఆమెకు 'కోదై' అంటే - పూలమాల అన్నపేరుతో గారాబంగా పెంచసాగాడు విష్ణుచిత్తుడు. ఆ పేరే క్రమంగా గోదాగా మారింది. గోదాదేవి చిన్ననాటి నుంచి కృష్ణుడి లీలలను ఆడుతూపాడుతూ పెరిగిందే. యుక్తవయసు వచ్చేసరికి ఆ భక్తి కాస్తా ప్రేమగా మారిపోయింది. కళ్లుమూసినా, తెరిచినా ఆ నల్లనివాడే కనిపించసాగాడు. తన చుట్టూ ఉన్న స్నేహితురాళ్లంతా ఒకప్పటి గోపికలనీ, తానుండే విల్లిపుత్తూరు ఒకనాటి గోకులమని భావించసాగింది. అంతేకాదు! తన తండ్రి విష్ణుచిత్తుడు రోజూ భగవంతుని కోసం రూపొందించే మాలలను ముందు తనే ధరించి, తనలో ఆ కృష్ణుని చూసుకుని మురిసిపోయేది. ఈ దృశ్యం ఒకరోజు విష్ణుచిత్తుని కంట పడనే పడింది. తన కూతురు చేసిన పని వల్ల ఇన్నాళ్లూ ఆ దేవదేవుని పట్ల అపచారం జరిగిందని బాధపడ్డాడు. కానీ ఆ రోజు కృష్ణుడు అతనికి కలలో కనిపించి, గోదాదేవి సాక్షాత్తూ భూదేవి అవతారమేననీ, ఆమె వేసుకున్న మాలలను ధరించిడం వల్ల తనకు అపచారం కాదు కదా, ఆనందం కలుగుతుందనీ తెలియచేశాడు. ఇలాంటి సంఘటనలన్నీ గోదా మనసులో కృష్ణప్రేమని మరింతగా పెంచాయి. ఇలా సాగుతున్న గోదాదేవి ప్రేమకు, ఆ కృష్ణుడు లొంగక తప్పలేదు. దాంతో ఆయన విష్ణుచిత్తునికి కనిపించి, గోదాదేవిని శ్రీరంగానికి తీసుకురమ్మనీ? అక్కడ రంగనాథునిగా వెలసిన తాను గోదాదేవిని వివాహం చేసుకుంటాననీ చెప్పాడు. శ్రీరంగంలోని ఆలయ అర్చకులకు కూడా ఈ విషయాన్ని తెలియచేశాడు. కృష్ణుని ఆదేశాలను విన్న విష్ణుచిత్తుని సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. వెంటనే గోదాదేవినీ, విల్లిపుత్తూరులోని ప్రజలనూ తీసుకుని శ్రీరంగానికి బయల్దేరాడు. అక్కడ వారి రాక గురించి ముందే తెలిసిన అర్చకులు వారిని ఆలయంలోకి తీసుకువెళ్లారు. పెళ్లికూతురిగా గర్భగుడిలోకి ప్రవేశించిన గోదాదేవి,
అందరూ చూస్తుండగా ఆ రంగనాథునిలో ఐక్యమైపోయింది. ఇదంతా మకర సంక్రాంతికి ముందు భోగిరోజు జరిగింది. అందుకే ప్రతి వైష్ణవాలయంలో భోగినాడు గోదాదేవికి, విష్ణుమూర్తితో కళ్యాణం జరుపుతారు.

# ఢిల్లీలో ముక్కోణపు సిరీస్..!

**ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేడి**

**ఆప్ ప్రతిష్టకు సవాల్ కానున్న ఎన్నికలు**

**వరుసగా మూడోసారి విజయంతో హ్యాట్రిక్‌పై కన్ను**

**ప్రతిష్టగా తీసుకుని పోరాడుతున్న బిజెపి**

న్యూఢిల్లీ,జనవరి11
:దేశరాజధానికి అసెంబ్లీగా ఉన్న ఢిల్లీ ఎన్నికలపై పట్టుకోసం బిజెపి ఎత్తులు వేస్తోంది. ఇప్పటి వరకు రెండు ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన ఆప్ మరోమారు గెలుపు ద్వారా హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ సహా అనేకమంది నేతలు అవినీతి కేసుల్లో ఇరుక్కుని జైలుకు వెళ్లడంతో ఆప్ ప్రతిష్ట కొంత మసకబారింది. మరోవైపు ఆప్‌కు చెందిన పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలో ఆప్‌కు గతంలో ఉన్న ఛరిష్మా కనబడడం లేదు. అందువల్ల బిజెపి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫిబ్రవరిలో జరిగే ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదన్నది ఆసక్తిగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రధానంగా ఢిల్లీ ఎన్నికలపైనే చర్చ నడుస్తోంది.. ఎందుకంటే దేశానికి రాజధానిగా ఉన్న ఢిల్లీలో ఏ పార్టీలో అధికారంలోకి వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు. అయితే ఢిల్లీలో ఎవరు గెలుస్తారో అటుంచితో అసలు ఢిల్లీ ఎన్నికలు ఎప్పుడు మొదలయ్యాయి.. మొదటిసారిగా ఎవరు అధికారంలోకి వస్తారు అనే విషయాలపై ఒక్కసారి వెనుక్కు వెళదాం.. ఢిల్లీ లెజిస్లేటీవ్ అసెంబ్లీ మొదటిసారిగా మార్చి 7 1952న పార్ట్ సీ కింద ఏర్పాటైంది. దీనిని హెూంమంత్రి కట్టూ ప్రారంభించారు. అసెంబ్లీలో అప్పుడు 48 మంది సభ్యులు ఉన్నారు. ఢిల్లీ ప్రధాన కమిషనర్‌కు సలహాదారు పాత్రలో మంత్రుల మండలి ఉంది. అయినప్పటికీ చట్టాలు చేసే అధికారాలు కూడా దీనికి ఉన్నాయి. మొదటి మంత్రి మండలికి చౌదరి బ్రహ్మప్రకాష్ నాయకత్వం వహించారు. ఆయన ఢిల్లీకి మొదటి ముఖ్యమంత్రి కూడా. అయితే 1953 రాష్ట్రాల పునర్వవస్థీకరణ కమిషన్, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 ద్వారా రాజ్యాంగ సవరణకు దారితీసింది. ఇది నవంబర్ 1 1956 నుంచి ఆమలులోకి వచ్చింది. దీని అర్థం ఢిల్లీ ఇకపై పార్ట్ సీ రాష్ట్రం కాకుండా యూనియన్‌గా మార్చబడింది. భారత రాష్ట్రపతి ప్రత్యక్ష పరిపాలనలో పాలించబడింది. దీంతో అప్పటి వరకు ఉన్న శాసన సభ, మంత్రి మండలి కూడా ఒక్కసారిగా రద్దయ్యాయి. తదనంతరం ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1957 అమల్లోకి వచ్చింది. అలాగే 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ 56 మంది ఎన్నికై, ఐదుగురు నామినేట్ చేయబడిన సభ్యులుతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అధిపతిగా నియమించారు. అయితే కౌన్సిలుకు శాసన అధికారాలు మాత్రం లేకుండాపోయాయి. ఇలా 1990 వరకు కొనసాగుతూ వచ్చింది. మళ్లీ 1993 సంవత్సరంలో ఢిల్లీ 70 శాసన సభా శాసన సభ ఏర్పాటైంది. అయితే 1993 నుంచి 2008 జరిగిన నాలుగుసార్ల ఎన్నికల్లో ప్రజలు ఏకపక్ష తీర్పునిచ్చారు. ఒకసారి బీజేపీకి ఇస్తే, మిగిలిన మూడుసార్లు కాంగ్రెస్సుకు ఇచ్చారు. మొట్టమొదటిసారిగా 2013లో జరిగిన ఎన్నికల్లో హంగు వచ్చింది. ఇందులో బీజేకే 32 సీట్లు వచ్చి అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటికి పార్టీ స్థాపించి ఒక ఏడాది మాత్రమే అయిన ఆమ్‌ఆద్మీ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసి 28 స్థానాలను కైవశం చేసుకుంది. కేవలం 8 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ ఆప్ పార్టీకి మద్దతు ఇవ్వటంతో ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే అవినీతి నిరోధక ఎజెండాపై అదికారాన్ని జేజిక్కించుకున్న ఆప్ పార్టీ అవినీతిని దర్యాప్తు చేయటానికి స్వతంత్ర సంస్థను రూపొందించటానికి జన్‌లోక్‌పాల్ బిల్లును ఆమోదించటానికి ముందుకొచ్చింది. కానీ దాని పదవీకాలం రెండు నెలలలోపే ఉండటంతో ఆప్ జాతీయ కన్వీనర్, మొదటిసారి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లోక్‌పాల్ బిల్లును ఆమోదించడంలో విఫలమయ్యారు. దీంతో ఆయన రాజీనామా చేయడంతో మళ్లీ రాష్ట్రపతి పాలనలోకి వెళ్లింది. అయితే 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలు వచ్చాయి. ఆప్ పార్టీ అఖండ విజయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీలో సీట్లలో 67 సీట్లు మరియు అత్యదికంగా 54.34 ఓట్ల శాతం సాధించింది. బీజేపీ మూడు స్థానాలు రాగా కాంగ్రెస్ ఖాతా తెరవకుండాపోయింది. అధికారంలోకి వచ్చిన ఆప్‌పార్టీ మహిళలకు ఉచిత నీరు, విద్యుత్, ప్రజా రవాణా సహా అనేక సంక్షేమ పథకాలు అమలుతో ఆప్ పార్టీ 2020 మరోసారి భారీ మెజార్టీ విజయం సాధించింది. అయితే 2025 కంటే కొంచెం తక్కువగా 62 సీట్లు మాత్రమే వచ్చి 53.57 శాతం ఓట్ల శాతానికి సాధించింది. బీజేపీకి 8 స్థానాలు రాగా ఓట్లు శాతం 38.51 శాతానికి పెంచుకుంది. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కూడా ఖాతా తెరవకుండాపోయింది. అయితే 2025 ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది వీడని చిక్కుముడిగా మిగిలిపోయింది. ఎందుకుంటే ఇప్పుడు 2024 గత రెండేళ్లుగా ఆప్‌పార్టీకి అవినీతి మరకలు అంటుకొని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు హెూమంత్రి కూడా జైలు ఊసలు లెక్కించారు. ఇంకా ఆ కేసుపై విచారణ కూడా నడుస్తునే ఉంది. అందుకే ఈ ఎన్నికలు ఆప్‌పార్టీకి చాలా కీలకంగా మారాయి. ఒకవేళ ఈ ఎన్నికల్లో ఓడిపోతే బీజేపీ నుంచి మరింత ఒత్తిడి పెరిగి ఇంకా అనేక కేసులు బనాయించే అవకాశం ఉంది. ఇక బీజేపీకి విషయానికొస్తే అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సమయాల్లో కేవలం ఒకేసారి ఒక్కసారి అధికారంలోకి రావటం, ఢిల్లీ దేశ రాజధాని కావడం దానికి పరువు ప్రతిష్టకు సవాల్‌గా మారింది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాకున్నా అటు ఆప్ పార్టీని, బీజేపీ ఓట్ల పరంగా ఏ మేరకు దెబ్బతిస్తుందో వేచి చూడాలి. అయితే 2024 జరిగిన లోక్‌సభ ఫలితాలను బట్టి చూస్తే 52 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో ఉండగా, 10 స్థానాల్లోనే ఆప్‌పార్టీ ఆధిక్యత కనపిస్తుంది. 8 స్థానాల్లో మాత్రం కాంగ్రెస్ బలంగా కనిపిస్తున్నట్లు ఫలితాలు వచ్చాయి. మరీ వచ్చేనెల 5న జరిగే ఎన్నికల్లో ఢిల్లీ పీఠం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే..?

# కత్తిపూడి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

## -ముగ్గురు మృతి... మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

అమరావతి, జనవరి 11 : ఏపీలోని కాకినాడ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. జిల్లాలోని కత్తిపూడి జాతీయ రహదారిపై శనివారం ఉదయం ఆగిఉన్న లారీని వెనుక నుంచి వచ్చిన కారు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో కారులో ఉన్న ఇద్దరు మహిళలు అక్కడికక్కడే చనిపోగా ఒకరు చికిత్స పొందుతూ మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను పోలీసులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. వీరి పరిస్థితి విషమంగా ఉందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. భీమవరం నుంచి అన్నవరం దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# సుదర్శన చక్రత్తాళ్వార్‌ను పవిత్ర పుష్కరిణిలో చక్రస్నానం

తిరుమల,జనవరి 11 ):
వైకుంఠ ద్వాదశి సందర్భంగా తిరుమలలో ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్తర ద్వారా దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. పదిరోజుల పాటు నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా శనివారం పుష్కరిణి తీర్థ ముక్కోటిలో చక్రస్నానం నిర్వహించారు. అనేక వేల తీర్థాలలో, స్వామి పుష్కరిణి అత్యంత పవిత్రమైనదని అర్చకులు తెలిపారు. శనివారం వేకువజామున సుదర్శన చక్రత్తాళ్వార్‌ను పవిత్ర పుష్కరిణి వద్దకు చిన జీయర్ స్వామి సన్నిధిలో వేద మంత్రాలతో తీసుకువచ్చి చక్రస్నానం నిర్వహించారు. అనంతరం చక్రత్తాళ్వార్ తిరిగి ఆలయానికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్యామలరావు, బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, డీఈవో లోకనాథం, పేష్కార్ శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నిన్న స్వామివారిని 60,094 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 14,906 మంది తలనీలాలు సమర్పించుకున్నారని ఆలయ అధికారులు వివరించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 2.45 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని సాయి రాఘవేంద్ర కన్‌స్ట్రక్షన్స్ చీఫ్ ఎం జనార్దన్ అనే భక్తుడు శ్రీ వెంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్ట్‌కు రూ. 10 లక్షలను విరాళంగా అందించారు. శనివారం తిరుమలలోని క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు విరాళం చెక్కును అందజేశారు.

# ఏపీలో పండుగ వేళ.. వరుణుడి భయం

**పలు జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికలు**

అమరావతి, జనవరి 11
ఆంధ్రుల అతిపెద్ద పండుగైన సంక్రాంతికి వాతావరణశాఖ వర్షం హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉందని వెల్లడించింది. ఈ కారణంగా పలు జిల్లాల్లో వర్షాలు పడుతాయని తెలిపింది. ఆవర్తనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తర కోస్తాలో మరో రెండ్రోజులు పొడి వాతావరణం ఉండనుందని తెలిపింది, ఉపరితల ప్రభావం మరికొన్ని రోజులు కొనసాగితే, ఏపీలో చాలా చోట్ల మరో మూడు, నాలుగు రోజులు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లోనూ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడతాయని స్పష్టం చేసింది. వైఎస్సార్, చిత్తూరు, తిరుప, నెల్లూరు, ప్రకాశం, అన్నమయ్య తదితర జిల్లాల్లో సైతం వర్షాలు కురవచ్చని వెల్లడించింది. తెలంగాణలో మాత్రం పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో రాబోయే 5 రోజుల్లో ఉదయం పొగమంచు కురిసే అవకాశం ఉందని, రాబోయే 3 రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉంటాయని పేర్కొంది.

# సంక్రాంతి ఛార్జీల దోపిడీని సహించం

హైదరాబాద్,జనవరి11
సంక్రాంతి పండగ సమయంలో ప్రయాణికులను ఇబ్బంది పెడితే సహించబోమని, బస్సులను సీజ్ చేస్తామని ప్రైవేటు బస్సుల యజమానులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. అదనపు ఛార్జీల పేరిట ప్రయాణికులను దోపిడీకి గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రెగ్యులర్ ఛార్జీలనే వసూలుచేయాలని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. 'ప్రైవేటు బస్సుల యజమానులు అదనంగా ఛార్జీలు వసూలు చేస్తే ప్రయాణికులు రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలి. ఆర్టీసీ అధికారులు రహదారులపైనే ఉండి తనిఖీలు చేపట్టాలి. సంక్రాంతి పండగ నేపథ్యంలో టీజీఎస్‌ఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులు నడిపిస్తోంది. అవసరమైతే మరిన్నింటిని నడిపేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధంగా ఉండాలి' అని పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేసే ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. 'పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించినా, సరకు రవాణా చేసినా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై చర్యలు తప్పవు. ఈ విషయమై వారం రోజుల పాటు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తాం. ప్రైవేటు బస్సులపై ఇప్పటికే 150 కేసులు నమోదు చేశాం' అని వివరించారు.

# భూభారతితో సమస్యలకు చెక్

ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు. త్వరలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆ కుటుంబం తప్పని సరిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఉండాలని.. అంతకుమించి నిబంధనలు ఏమీ ఉండవని చెప్పారు. భూ భారతి విషయంలో చాలా పకడ్బందీగా చర్యలు ఉంటాయని అన్నారు. ఏపీ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలపై శాఖా పరమైన విచారణ జరుగుతోందని చెప్పారు. 2025 భూ భారతి చట్టంలో ల్యాండ్ అప్పీలు అధారిటీని ప్రత్యేకంగా అమలు జరుపుతున్నామని చెప్పారు. సమగ్ర సర్వేపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 59 జీఓ ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూములు పిక్ షర్ట్‌లకు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 59 జీఓ పేరుతో జరిగిన దోపిడీని అడ్డుకుంటామని చెప్పారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# కోడి పందేలపై పోలీసుల దాడులు

అమరావతి, జనవరి 11
విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం రామవరంలో నిర్వహిస్తున్న కోడిపందెం శిబిరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య సహా పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 8 కోళ్లు, 20 కోడి కత్తులు, రూ. 2 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. కోడిపందెం నిర్వహణకు సంబంధించి పలువురి పాత్రపై విచారణ కొనసాగుతోందని పోలీసులు వివరించారు. సంక్రాంతి పండుగ సమయాల్లో కోడి పందెలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఎక్కడైనా కోడిపందెలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# తెలంగాణలో సంవిధాన్ బచావో కార్యక్రమం

## -27న హాజరుకానున్న రాహుల్, ఖర్గే



హైదరాబాద్,శాసనసభ: కాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఈనెల 27న తెలంగాణ పర్యటనకు రానున్నారని కాంగ్రెస్ హైకమాండ్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావడంతో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించింది. ఈ సందర్భంగా తెలంగాణలో జరగనున్న 'సంవిధాన్ బచావో' ప్రదర్శనలో వారు పాల్గొనబోతున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవల జరిగిన సమావేశంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరసనలు వ్యక్తం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, జనవరి 26, 2024 నుంచి జనవరి 26, 2026 వరకు దేశవ్యాప్తంగా 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'ను చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ యాత్రను విజయవంతం చేయడానికి అన్ని స్థాయిల కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. మహేశ్‌కుమార్ గౌడ్ మంగళవారం పార్టీ శ్రేణులకు రాసిన లేఖలో, రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ చేస్తున్న కుట్రలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ చొరవ తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పార్టీ విస్తృత కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు. 'సంవిధాన్ బచావో' ఉద్యమానికి ఈ పర్యటన కీలక మైలురాయిగా నిలుస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొనబోతున్నారు

# పట్టభద్రుల ఎం.ఎల్.సి అభ్యర్థిని మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణా రెడ్డి

జహీరాబాద్ శాసన సభ దినపత్రిక జనవరి 11

లఈరోజు మెదక్,నిజామాబాద్, అదిలాబాద్,కరీంనగర్ బిజెపి పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమితులైన సి. అంజిరెడ్డి ని మార్యదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా అంజిరెడ్డి గారు ఎన్నికలలో విజయం సాదించాలని ఆకాక్షిస్తు ఎన్నికల్లో గెలుపు కై వ్యూహ రచన పై చర్చించడం జరిగింది. అంజి రెడ్డి ని అభినదించిన వారిలో బీజేపీ రాష్ట్ర నాయకుడు డా. పైడి ఎల్లారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ టి. కృష్ణారెడ్డి,బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచారసహ కార్యదర్శి సుధీర్ బండారి,బీజేపీ సీనియర్ నాయకులు పి.విజేందర్ రెడ్డి,బీజేపీ జిల్లా సహ కోశాధికారి శ్రీనివాస్ గుప్త,బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ పూరి, రంగారెడ్డి,గోపాల్ రెడ్డి వున్నారు.



# ఆదివాసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ లో ఆదివాసి ప్రజా ప్రతినిధుల సాధికారత శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఒక లక్ష రూపాయలు అదనంగా ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారుల్లో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే ఉంటారు.. ఒక్క రక్తం చుక్క బయటకు రాకుండా పేదల కోసం తెచ్చిన గొప్ప పథకం ఉపాధి హామీ పథకం.. పోసా చట్టన్ని, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతు బంధు ఉండదని బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేసింది.. కానీ, తాము అధికారంలోకి వచ్చాక మారో 2 వేలు అదనంగా కలిపి మొత్తం 12 వేల రూపాయలను ఇవ్వబోతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, కాంగ్రెస్ నేత కొప్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జానారెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు..



తుర్కయంజాల్ శాసనసభ :

మాజీ మంత్రి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కుందూరు జానారెడ్డి ని టె స్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య శనివారం తన నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు, డీసీసీబీ చైర్మన్ లు దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భోజరెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపిక ప్రణాళికాబద్ధంగా అమలుజరగాలి

## -రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ దుద్దిల్ల శ్రీధర్ బాబు.

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 11

ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఎలాంటి తారతమ్యాలు లేకుండా అర్హులైన ప్రతిఒక్క పేదవారికి లబ్ధిచేకూరే విధంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలోరైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల అమలుపై ఏర్పాటు చేసిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అవగాహన సదస్సుకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ,జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ్యులు పార్లమెంటు సభ్యుల సూచనలను అభిప్రాయాలను అధికారులు పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేసే రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ఎంపిక చేయుటలో ప్రణాళిక బద్ధకంగా అమలు చేయాలన్నారు. ఈ నాలుగు పథకాల అమలుపై గ్రామస్థాయిలో మున్సిపల్ స్థాయిలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి లిస్టులను వార్డు వద్ద ఉండే విధంగా చూడాలని, గ్రామసభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతంలో టామ్ టామ్ వేయించాలని తెలిపారు. రాబోయే ఉగాది నుండి పౌర సరఫరాల దుకాణాలలో సన్నబియ్యం ఇవ్వటానికి ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. గ్రామస్థాయి, మున్సిపల్ స్థాయిలో పర్యటించే బృందంలో వ్యవసాయ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల ప్రతినిధులు తప్పని సరిగా ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లోభూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడుతలుగా 12,000 అందజేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. శాసన సభ్యులు సూచించిన విధంగా అర్బన్ ప్రాంతంలో గాని రూరల్ ప్రాంతంలో గాని ప్రభుత్వ భూమి ఉన్నట్లయితే రెండో విడతలో రాజీవ్ స్వగృహ మాదిరిగా 10 అంతస్తుల భవన సముదాయం నిర్మించి ఇల్లులేని వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు ఎంపికలు 2014 జిఓ ప్రకారం అర్హత గల వారికి వచ్చే విధంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని అన్నారు. వ్యవసాయ యోగ్యంకానీ భూములను నిర్ధారించి, రాళ్లు రప్పలు ఉన్న భూములను గుర్తించి, వ్యవసాయం సాగు చేయబడే భూములకు మాత్రమే రైతు భరోసా అందే విధంగా చూడాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈసమావేశానికి అధ్యక్షత వహించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ నాలుగు పథకాలకు సంబంధించి ఈ నెల 11 నుండి 13 వరకు షెడ్యూలు తయారు చేయడం జరిగిందని, 16 నుండి 20 వరకు ఆయా శాఖల బృందాలు లబ్ధిదారులలో అర్హులను గుర్తించి 21 నుండి 24 వరకు ఆయా గ్రామసభల్లో మున్సిపల్ వార్డులలో లిస్టులను ఉంచడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా లో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ యోగ్యం భూములను గుర్తించాలని, కొత్త రేషన్ కార్డులు ఎంపికలు బృందాలుగా వెళ్లి నిజమైన అర్హులను ఎంపిక చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో భూమి లేని వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనిలో 2023-24 సంవత్సరంలో జాబ్ కార్డులు కలిగిన వారిని ఎంపిక చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు శాసన సభ్యులు కొంత మంది రైతులకు రుణమాఫీ రాలేదని, సన్నబియ్యం బోనస్ 500 రూపాయలు కొన్ని ప్రాంతాలలో బ్యాంకుల నుండి రైతులకు సంబంధించిన బ్యాంక్ ఖాతాలో జమ కాలేదని తెలుపగా దానిపై స్పందించిన మంత్రి వెంటనే లీడ్ బ్యాంక్ అధికారికి వివరాలు ఇచ్చి ఆ రైతుల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు సూచించారు.

ఈ సమావేశంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగారపు దయానంద్, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, అరికె పూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్, ఫ్లాగ్ షిప్ ప్రాజెక్ట్స్ కమీషనర్ కె.శశంక,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, మూడు జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆంగ్లిస్ట్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు




ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 11

సంక్రాంతి పర్వదిన సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం ఆంగ్లిస్ట్ హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల బాలికలతో సంక్రాంతి ముగ్గుల పోటీని నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నీలం భాను, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విజ్ఞాన విహార పర్యాటక ప్రదేశాలు సందర్శించారు






చండూర్ జనవరి 11 (శాసనసభ న్యూస్):

నాంపల్లి మండలం పరిధిలోని దామెర ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా హైదరాబాదులోని విజ్ఞాన, విహార పర్యాటక ప్రదేశాలు, సాలార్జంగ్ మ్యూజియం, చార్మినార్, నెహ్రూ జువలాజికల్ పార్క్, దుర్గం చెరువు, తెలంగాణ రాష్ట్ర సచివాలయం, బుద్ధ విగ్రహం, అమరవీరుల స్తూపం లుంబిని పార్క్, అంబేద్కర్ విగ్రహం, అమరుల జ్యోతి చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రాజశేఖరం, ఉపాధ్యాయులు యాదయ్య, రమణ, ఇమామ్, జ్యోతి, శ్రీహరి, మహేష్, ఉజ్వల, శ్రవణ్, శిరీష, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో 12 ఎల్ఈడీ విద్యుత్ దీపాలు, 25 ఫ్యాన్లను బహుకరించిన - ఎమ్మెల్యే




చండూర్ జనవరి 11 (శాసనసభ న్యూస్):

గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించే బాలికల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మునుగోడు మండల కేంద్రంలోని బీసీ బాలికల గురుకుల విద్యాలయాన్ని జనవరి 2న ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో ప్రతి గదిని పరిశీలించగా బాలికలు పలు సమస్యలను ఎమ్మెల్యే రాజ్ గోపాల్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సమస్యను గుర్తించిన వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం తన సొంత నిధులతో శుక్రవారం రోజు 12 ఎల్ఈడీ విద్యుత్ దీపాలు, 25 ఫ్యాన్లను బహుకరించారు. పాఠశాల విద్యార్థులు ఎంతో ఆనంధం వ్యక్తం చేస్తు మా పాఠశాలపై ఎమ్మెల్యే రాజ్ గోపాల్ సహాయ, సహకారాలు ఎల్లపుడు ఉండాలని కోరుకుంటూ పాఠశాల తరుపున ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యా రాణి, స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీకి భూములు అప్పగించిన రైతులకు ప్లాట్లు మంజూరు

## -ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి.




ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 11

ఫార్మాసిటీ భూములు అప్పగించిన రైతులకు ప్లాట్లు మంజూరు చేయడం జరుగుతుందని తహసీల్దార్ అయ్యప్ప వెల్లడించారు.గ్రామపంచాయతీ నోటీసు బోర్డుపై లబ్ధిదారుల జాబితా ప్లాట్ల కేటాయింపుపై అభ్యంతరాల స్వీకరణ,ఫార్మాసిటీ కోసం భూసేకరణ లో భాగంగా భూములు అప్పగించిన రైతులకు ప్లాట్లను మంజూరు చేసినట్లు ఆర్డీవో అనంతరెడ్డి, తాసిల్దార్ అయ్యప్పలు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ యాచారం మండలంలోని కురిమిద్ద, నానక్ నగర్, మేడిపల్లి, తాడిపర్తి గ్రామ ప్రజలు ఫార్మాసిటీ కోసం భూములు అప్పగించినట్లు చెప్పారు. ఫార్మాసిటీ అభివృద్ధి కోసం భూములు కోల్పోయిన 3845 లబ్ధిదారులకు ప్లాట్లను మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. కురిమిద్దలో 1240 మంది లబ్ధిదారులకు, ననక్ నగర్ 359, మేడిపల్లి 1601, తాడిపత్రి 545 చొప్పున లబ్ధిదారులకు ప్లాట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇట్టి వివరాలను గ్రామపంచాయతీలోనీ నోటీసు బోర్డుపై ప్రచురించడం జరుగుతుందని వివరించారు. వీటిపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నచో సంబంధిత మండల కార్యాలయంలో కానీ, సంబంధిత ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వగలరని అన్నారు. తదుపరి ఈదరఖాస్తులు పరిశీలించి పిదప త్వరలోనే ప్లాట్ లను లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసి అందించడం జరుగుతున్నదని అన్నారు

# హైదరాబాద్ తరవాత వరంగల్‌లో రియల్ బూమ్

## క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**వరంగల్,జనవరి11(శాసనసభ):** హనుమకొండ జిల్లాలో 3వ ఎడిషన్ క్రెడాయి వరంగల్ ప్రాపర్టీ షోను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. క్రెడాయి ప్రాపర్టీ షో మూడవ ఎడిషన్ వరంగల్ లో విజయవంతంగా నిర్వహిస్తున్న క్రెడాయి ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ, కాజీపేట మూడు సిటీ లు కలిసి అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు.. ఇటీవలే ఈ ప్రాంతంలో ఆరు వేల కోట్లతో ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రాపర్టీ షో జరుగుతుంది అంటే వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంత వాసులు తాము కోనాలనుకున్న ప్రాపర్టీ ఎక్కడికో వెళ్లకుండా ఇక్కడే మనకి నచ్చింది తీసుకోవచ్చన్నారు . ఉత్తర దక్షిణ భారతదేశంలో కలిపే రైల్వే జంక్షన్లు వరంగల్ లో ఉన్నాయని, రాబోయే కాలంలో వరంగల్ నగరానికి ఎయిర్‌పోర్ట్ రాబోతుందని, వైద్య రంగంలో కాకతీయ మెడికల్ కాలేజి ఎంజీఎం లాంటి ప్రభుత్వ హాస్పిటల్ లు ఉన్నాయన్నారు. కాకతీయ యూనివర్సిటీ , నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నాయని, టెంపుల్ టూరిజం లో సమ్మక్క సారలమ్మ ఆలయం , రామప్ప ఆలయం ,వెయ్యి స్థంభాల గుడి ఉన్నాయన్నారు. వరంగల్ హనుమకొండ కాజీపేట లో మరింత అభివృద్ధి చెందడానికి చుట్టూ జాతీయ రహదారులు ఉన్నాయని, క్రెడాయి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతానన్నారు. నియోజకవర్గ రెండు మండలాలు ఈ జిల్లాలో ఉన్నాయి..నేను జిల్లా మంత్రిగా విరీకు అండగా ఉంటానని పొన్నం ప్రభాకర్ హావిరీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ




ఛైర్‌పర్సన్ బండా ప్రకాశ్ , ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ మేయర్ గుండు సుధారాణి,కూడా ఛైర్మన్ ,ఇనగాల వెంకట్ రామిరెడ్డి , క్రెడాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రిలో బర్త్‌డే పార్టీ

### రోగుల ఇక్కట్లు పట్టించుకోని సిబ్బంది

### వైద్య సిబ్బంది తీరుతో మండిపడ్డ రోగులు, బంధువులు

**నిజామాబాద్,శాసనసభ:** ఆస్పత్రిలో రోగుల బాగోగులు చూడాల్సిన వైద్య సిబ్బంది బర్త్‌డే పార్టీల పేరుతో విధులు మరిచారు. దీంతో రోగులు నిలదీయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఆస్పత్రిలో ఈ ఘటన చోటుచేసుకుంది. విధులు మరచి వినోదాల్లో మునిగి తేలిన ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తీరుపై రోగులు, బంధువులు దుమ్మెత్తి పోస్తున్నారు. రోగులను గాలికొదిలేసి జన్మదిన వేడుకలు చేసుకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాసుపత్రినే ఏకంగా ఫంక్షన్ హాల్‌గా మార్చేసిన అధికారి తీరును నిరసిస్తూ ఆస్పత్రి ఎదుటే పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌పై రోగులు మండిపడ్డారు. ప్రతిమారాజ్ తన ఛాంబర్‌ను ప్రైవేట్ ఫంక్షన్ హాలుగా మార్చేసి బర్త్ డే వేడుకలు నిర్వహించారని రోగులు ఆరోపిస్తున్నారు. స్పత్రి సిబ్బంది మొత్తం ఒకే చోట చేరి వేడుకలు చేసుకుని సంబరాల్లో మునిగితేలారు. అయితే అదే సమయంలో ఆస్పత్రి సిబ్బంది తీరుతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్ష్మి అనే మహిళలకు ఫిట్స్ రావడంతో కుటుంబసభ్యులు ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రి వర్గాలు జన్మదిన వేడుకలు చేసుకుంటూ బాధితురాలిని నిర్లక్ష్యంగా వదిలేశారు. అనారోగ్యానికి గురైన భార్యను ఓ భర్త ఏడో అంతస్తు వరకూ తన భుజాలపైనే మోసుకెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిరది. మరోవైపు స్కానింగ్ సెంటర్లు సైతం సిబ్బంది తెరవలేదు. అలాగే ఆస్పత్రిలో బెడ్లపై ఉన్న రోగులను సైతం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారంటూ పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రికి వస్తే తమను పట్టించుకోకుండా పార్టీలు చేసుకోవడం ఏంటని రోగుల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, సిబ్బంది తీరును ఖండిస్తూ ఆస్పత్రి ఎదుటే ఆందోళనకు దిగారు. ప్రతిమారాజ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డ్యూటీలు ఎగ్గొట్టి బర్త్ డే పార్టీలు చేసుకోవడం ఏంటని, ప్రాణాలు పోయినా విరీకు పర్వాలేదా? అంటూ పెద్దఎత్తున నిరసనకు దిగారు.

# త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

### -పార్టీలో పనిచేసిన వారికే పదవులు
### -సంక్రాంతి తరవతా మంత్రివర్గ విస్తరణపై స్పష్టత
### -దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాంద
### -: పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,జనవరి11(శాసనసభ):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో విరీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్యాడ్ర్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడిరచారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు.కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

## -అసెంబ్లీ నాయకులు కె ప్రసాద్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ముల్తానీ పటేల్

**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి జనవరి 11**

పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో శుక్రవారం నాడు ఖిజర్ యప్లై గోల్డ్ కప్ క్రికెట్ పోటీల్లో భాగంగా చివరి లీగ్ జరిగింది. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, పారిశ్రామికవేత్త కె ప్రసాద్ రెడ్డి, జిల్లా సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముల్తానీ పటేల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి, ఎండి ముల్తానీ పటేల్ మాట్లాడుతూ ఇంతచక్కటి టౌర్నిని నిర్వహించి దేశం నలుమూలల నుంచి క్రీడాకారులను రప్పించి ఇక్కడ ఆడించడం హర్షించదగ్గ పరిణామం అని, కులమతాలకు అతీతంగా క్రీడలు నిర్వహించి, ఇందులో అన్ని పార్టీల వారిని భాగస్వామ్యం కల్పించి స్థానిక యువతను ఖిజర్ యప్లై ను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ముఖ్య అతిథులు కె ప్రసాద్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తానీ పటేల్ చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదుతో పాటు ట్రాఫీతో పేస్ బౌలర్ లోకేష్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, అదం యప్లై, అబుద్ యప్లై, అబ్దుల్ సమద్, అబ్దుల్ సమి, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు సంతోష్ గుప్త, మొయిజుద్దీన్ లష్కరి, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్ధిఖీ, మొహమ్మద్ ఫెరోజ్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ మహేబూబ్ అలీ,



రాకేష్ పబ్బతి, ప్రకాష్ మనియర్ పల్లి, తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి తొక్కిసలాట బాధితులకు పరిహారం

### -రెండు బృందాలను నియిమించిన టిటిడి

**తిరుపతి,శాసనసభ:**
తిరుపతి తొక్కిసలాట ఘటనలో బాధితులకు పరిహారం పంపిణీ కోసం తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు.. బోర్డు సభ్యులతో రెండు బృందాలను నియమించారు. మృతుల కుటుంబాలు, గాయపడిన వారికి ఆదివారం నుంచి ఈ బృందాలు పరిహారం చెక్కులు అందజేయనున్నాయి. విశాఖ, నర్సీపట్నం వెళ్లే బృందంలో బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జంగా కృష్ణమూర్తి, పనబాక లక్ష్మి, జానకీదేవి, మహేందర్‌రెడ్డి, ఎం.ఎస్ రాజు, భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు. తమిళనాడు, కేరళ వెళ్లే బృందంలో శ్రీరామమూర్తి, కృష్ణమూర్తి వైద్యనాథన్, నరేష్ కుమార్, శాంతారాం, సుచిత్ర ఎల్ల ఉన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు చొప్పున, కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వనున్నారు. మృతుల కుటుంబాల్లో పిల్లలకు విద్య అందించేందుకు వివరాలు సేకరించనున్నారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరికి రూ. 5 లక్షలు చొప్పున, గాయపడిన 31 మందికి రూ. 2లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నారు.

# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

# భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి

## - కాంగ్రెస్ దాడిని ఖండిరచిన కెటిఆర్, హరీష్ రావు

**భువనగిరి/హైదరాబాద్,జనవరి11(శాసనసభ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారాస భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచెల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ భువనగిరిలోని భారాస కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారాస కార్యాలయంపై దాడి చేసి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఇదిలావుంటే యాదాద్రి భువనగిరి జిల్లా భారాస పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండిరచారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని



ఆక్షేపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న భారాస కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారాస కార్యకర్తలు, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్



హెచ్చరించారు. కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలతో పాటు వారి వెనకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ‘ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కాంగ్రెస్



ప్రభుత్వం వచ్చాక దాడులు చేసే సంస్కృతిని ఎక్కువైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడి చేస్తే, ఆ పార్టీ నాయకులు భౌతికదాడులకు పాల్పడుతున్నారు. ఇదేనా విరీ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా విరీ ప్రజాపాలన?‘ అని హరీశ్ రావు ప్రశ్నించారు.

# కృష్ణుడి సేవలో తరించిన గోదాదేవి


## -విగ్రహరూపంలో స్వామిని పరిణయామాడిన మహాసాధ్వి

## -సంక్రాంతిక ఇముందు ఏటా గోదా కళ్యాణం ప్రత్యేకం

శ్రీరంగం,శాసన సభ: మిగిలిన దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి, ఆ ఆచరించిన దాన్ని మన దాకా ఆచరించేట్టుగా చేసింది అందుకే 'పాడియరుళవల్ల పల్–వళ్కె యాయ్' అని అంటుంటాం కదా. తాను ఆచరించిన దాన్ని ఎంతో కాలం దాక ఆచరించగలిగేట్టుగా ప్రబంధాన్ని అందించింది. అది గోదాదేవి గొప్పతనం. ఇది వరకు ఇలాంటి వ్రతాన్ని గోపికలు చేసారు కానీ వారు తరువాతి వారికి ఏమి అందించలేదు శ్రీకృష్ణుని అనుభవాన్ని పొంది ఊరుకున్నారు. గోదాదేవి ఒక్కో పాటలో మనం ఏం తెలుసుకోవాలి, ఎలా తెలుసుకోవాలి, ఎలా ఆచరించాలో చెప్పింది. సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుణ్ణి తనవంటి కదిలే రూపంలోనే వివాహ మాడారు వారి అవతారాల్లో. కానీ గోదా దేవి మానవకన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడ్కైన రంగనాథున్ని వివాహమాడిరది. తన ఆచరణతో విగ్రహ స్వరూపుడ్కైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి యొక్క గొప్పతనం. మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని, అది ద్కైవమని విశ్వసించి, మనం చెప్పినట్లుగా మనం పిలిచినట్లుగా అది కదల గలుగుతుంది, పలకగలుగుతుంది అనే విశ్వాసాన్ని ఆండాళ్ తల్లి నిరూపించి చూపించింది. 'ఉలగనిల్ తోత్రమాయ్ నింద్ర శుడరే తుయిలెరాయ్', అంది అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేట్టుగా విగ్రహరూపంలొ ఉండే భగవంతుడా! ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావము అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. అంతే కాదు స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్భందించి, బంధించి, ఆయన్ని పొందింది. అందుకే ఎక్కడో శ్రీవిల్లిపుత్తూరులో ఆంధాళ్ ఉంటే, శ్రీరంగంలో ఉన్న స్వామి స్పందించి అర్చకులని, రాజుని అమ్మని తీసుకురమ్మని ప్రేరేపించి రప్పించుకున్నాడు. విగ్రహంలో ఉన్న స్వామితో వివాహమని తెలియగానే జనాలు తండోపతండాలుగా తరలి వచ్చి ఆశ్చర్యపోయినందుకే ఆ వీధికి చిత్రవీధి అనే పేరు ఏర్పడిపోయింది. తరువాత వీది ఉత్తరవీది, అక్కడ ఉన్న స్వామి అమ్మని వివాహమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు. మానవకన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవ మూర్తిగా మలచి తానూ ఉత్సవ మూర్తిగా కలిసి ఉన్నాడు. తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరులో విష్ణుచిత్తుడనే భక్తుడు ఉండేవాడు. ఈ విల్లిపుత్తూరులోనే శ్రీకృష్ణుడు, మర్రి ఆకు విరీద తేలియాడుతూ లోకాన్ని రక్షించాడని నమ్మకం. అందుకే ఇక్కడి ఆలయంలోని ప్రధాన ద్కైవం ఆ చిన్నికృష్ణుడే. విష్ణుచిత్తుడు నిత్యం ఆ కృష్ణునికి పుష్పమాలలని అర్పిస్తూ ఉండేవాడు. ఆయనను విష్ణుభక్తుల్కైన ఆళ్వారులలో ఒకరిగా ఎంచి, ఆయనకు పెరియాళ్వారు అంటే – పెద్ద ఆళ్వారు అన్న గౌరవాన్ని కూడా అందించారు. అలాంటి పెరియాళ్వారు ఒకసారి తులసి మొక్కల కోసం పాదులు తీస్తుండగా ఒక పాప కనిపించింది. ఆమెను సాక్షాత్తూ భగవంతుని ప్రసాదంగా భావించి ఆమెను పెంచుకోసాగాడు విష్ణుచిత్తుడు. ఆమెకు 'కోద్కె' అంటే – పూలమాల అన్నపేరుతో గారాబంగా పెంచసాగాడు విష్ణుచిత్తుడు. ఆ పేరే క్రమంగా గోదాగా మారింది. గోదాదేవి చిన్ననాటి నుంచి కృష్ణుడి లీలలను ఆడుతూపాడుతూ పెరిగిందే. యుక్తవయసు వచ్చేసరికి ఆ భక్తి కాస్తా ప్రేమగా మారిపోయింది. కళ్లుమూసినా, తెరిచినా ఆ నల్లనివాడే కనిపించసాగాడు. తన చుట్టూ ఉన్న స్నేహితురాళ్లంతా ఒకప్పటి గోపికలనీ, తానుండే విల్లిపుత్తూరు ఒకనాటి గోకులమని భావించసాగింది. అంతేకాదు! తన తండ్రి విష్ణుచిత్తుడు రోజూ భగవంతుని కోసం రూపొందించే మాలలను ముందు తనే ధరించి, తనలో ఆ కృష్ణుని చూసుకుని మురిసిపోయేది. ఈ దృశ్యం ఒకరోజు విష్ణుచిత్తుని కంట పడనే పడిరది. తన కూతురు చేసిన పని వల్ల ఇన్నాళ్లూ ఆ దేవదేవుని పట్ల అపచారం జరిగిందని బాధపడ్డాడు. కానీ ఆ రోజు కృష్ణుడు అతనికి కలలో



కనిపించి, గోదాదేవి సాక్షాత్తూ భూదేవి అవతారమేననీ, ఆమె వేసుకున్న మాలలను ధరించిడం వల్ల తనకు అపచారం కాదు కదా, ఆనందం కలుగుతుందనీ తెలియచేశాడు. ఇలాంటి సంఘటనలన్నీ గోదా మనసులో కృష్ణప్రేమని మరింతగా పెంచాయి. ఇలా సాగుతున్న గోదాదేవి ప్రేమకు, ఆ కృష్ణుడు లొంగక తప్పలేదు. దాంతో ఆయన విష్ణుచిత్తునికి కనిపించి, గోదాదేవిని శ్రీరంగానికి తీసుకురమ్మనీ? అక్కడ రంగనాథునిగా వెలసిన తాను గోదాదేవిని వివాహం చేసుకుంటాననీ చెప్పాడు. శ్రీరంగంలోని ఆలయ అర్చకులకు కూడా ఈ విషయాన్ని తెలియచేశాడు. కృష్ణుని ఆదేశాలను విన్న విష్ణుచిత్తుని సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. వెంటనే గోదాదేవినీ, విల్లిపుత్తూరులోని ప్రజలనూ తీసుకుని శ్రీరంగానికి బయల్దేరాడు. అక్కడ వారి రాక గురించి ముందే తెలిసిన అర్చకులు వారిని ఆలయంలోకి తీసుకువెళ్లారు. పెళ్లికూతురిగా గర్భగుడిలోకి ప్రవేశించిన గోదాదేవి,
అందరూ చూస్తుండగా ఆ రంగనాథునిలో ఐక్యమైపోయింది. ఇదంతా మకర సంక్రాంతికి ముందు భోగిరోజు జరిగింది. అందుకే ప్రతి వైష్ణవాలయంలో భోగినాడు గోదాదేవికి, విష్ణుమూర్తితో కళ్యాణం జరుపుతారు.




# టెట్ పరీక్షలో గందరగోళం

## సర్వర్ డౌన్‌తో 150మంది పరీక్షకు దూరం

హైదరాబాద్,శాసనసభ: తెలంగాణలో నిర్వహిస్తోన్న టెట్ పరీక్షలో గందరగోళం నెలకొంది. శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన టెట్ పరీక్షా కేంద్రంలో గందరగోళం చోటు చేసుకుంది. రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2గంటలకు మొత్తం 750 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. 467 మంది హాజరయ్యారు. సర్వర్ డౌన్ కారణంగా 150 మంది అభ్యర్థులకు టెట్ పరీక్ష నిలిచిపోయింది. దీంతో పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థుల కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. అభ్యర్థులకు మద్దతుగా వారి కుటుంబ సభ్యులు శంషాబాద్– షాబాద్ రహదారిపై బ్కెఠాయించారు.

# అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

## లారీని ఢీకొట్టిన బస్సు...అక్కడికక్కడే ముగ్గురు మృతి

మహబూబ్‌నగర్, శాసనసభ: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భూరెడ్డిపల్లి వద్ద జరిగిన ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రోడ్డుపై వేగంగా వెళ్తున్న కారు ట్కెర్ బరస్ట్ కావడంతో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. అప్రమత్తమైన లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. ఆ వెనకాల వస్తున్న బస్సు లారీని బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది.

# సంక్రాంతి పండుగ దష్ట్యా ప్రత్యేక రైళు

హైదరాబాద్,శాసనసభ : సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే అదనపు రైళ్లను నడిపించేందుకు చర్యలు చేపట్టింది. 26 అదనపు రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ నెల 17వ తేదీ వరకు ఈ అదనపు రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. చర్లపల్లి నుంచి విశాఖకు, సికింద్రాబాద్ బెంగళూరు మధ్య అదనపు రైళ్లను నడపనున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని చర్లపల్లి %-% విశాఖ మధ్య జనసాధారణ్ అన్ రిజర్వ్‌డ్ రైళ్లను నడుపుతోంది. చర్లపల్లి నుంచి విశాఖకు ఈనెల 11, 13, 16, 18, 20, 25 తేదీల్లో రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. చర్లపల్లిలో ఉదయం 10 గంటలకు బయల్దేరి విశాఖకు రాత్రి 10 గంటలకు చేరుకోనున్నాయి. విశాఖ నుంచి చర్లపల్లికి ఈ నెల 10, 12, 15, 17, 20, 25 తేదీల్లో రైళ్లు నడవనున్నాయి. విశాఖ నుంచి సాయంత్రం 6.20కి బయల్దేరి ఉదయం 8 గంటలకు చర్లపల్లికి చేరుకోనున్నాయి.



# మరింత పడిపోయిన రూపాయి విలువ

## ప్రధాని మోడీ సమాధానం చెప్పాలన్న ప్రియాంక

న్యూఢల్లీ: అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ భారీగా పడిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలన్నారు. శుక్రవారం రూపాయి విలువ ఒక్కసారిగా 16 పైసలు క్షీణించి చరిత్రలోనే తొలిసారిగా 86.04కి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. 'చరిత్రలోనే తొలిసారిగా రూపాయి మారకం విలువ కనిష్ఠ స్థాయికి చేరుకుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో డాలరుతో రూపాయి మారకం విలువ 58–59 గా ఉండేది. అప్పట్లో నరేంద్ర మోదీ రూపాయి విలువను ప్రభుత్వ ప్రతిష్ఠతో ముడిపెట్టేవారు. డబ్బు విలువ ఏ దేశంలోనూ ఇంతగా పడిపోదని, అంతా తనకే తెలుసని చెప్పేవారు. మరి ఇప్పుడేమైంది. ఆయనే ప్రధానిగా ఉన్నారు. పతనంలో రూపాయి రికార్డులు సృష్టిస్తోంది. రోజు రోజుకూ దాని విలువ పడిపోతోంది. అందువల్ల దేశ ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

# పండగలంటే ఊరు.. పాత జ్ఞాపకాలు


శాసనసభ ప్రతినిధి: రోజులు మారుతున్న కొద్దీ.. జనం ప్లలెలు వదిలి పట్నాలకు వలస వస్తున్నారు. అరకొర ఉపాధి దొరికి కొంత ఊరట కలిగినప్పటికీ సొంతూళ్లను మిస్ అవుతున్న ఫీలింగ్ ఏదో మూలన ఉండక మానదు. అందుకే పండగలు, పబ్బాలు వచ్చినప్పుడు సొంతూళ్లకు వెళుతుంటారు.. దసరా, సంక్రాంతి, దీపావళి పండుగలను ఉళ్లకు వెళ్లి జోరుగా జరుపు కుంటారు. ముఖ్యంగా సంక్రాంతి లాంటి పెద్ద పండగ వచ్చిన ప్రతీసారి అటు ఏపీ ప్రజలు ఇటు తెలంగాణ ప్రజలు సొంతూళ్ల బాట పడతారు. గత పల్లె జ్ఞాపకాలను నెమరు వేసుకుంటుంటారు. చరిత్ర పుస్తకాల్లో చదివేది కాదు మన జీవితాలకి మూలం అని తెలియాలంటే ఊరికి దగ్గరలో ఉన్న పాత గడీ, కోటగోడ, పాతగుడి లాంటివి. మనం చిన్న నాడు చదువుకున్న స్కూల్, ఈతకొట్టిన పెద్ద బావి లాంటి ప్రదేశాలన్నీ పిల్లలతో కలసి ఎంజాయ్ చేయాలని ఉంటుంది. పెంకుటిళ్ళూ, మట్టిగోడలూ దాటుతున్నప్పుడూ వాటివిరీద దృష్టి పడేలా చెయ్యండి. ఒకప్పుడు మనం తిరిగిన ప్లలె ఎలా మారిపోతోందో ఒకసారి గుర్తు చేసుకోవాలని ఎవరికి ఉండదు. అప్పుడప్పుడూ ఆ రోజుల్లోకి వెళ్ళిపోవటం ఇప్పుడు వినటానికి చికాకుగా ఉన్నా గుర్తు చేసుకున్నప్పుడు బాగుంటుంది..... అదే కాదు ఒక్కసారి పిల్లలకి ఇవన్నీ చూపించాక వాళ్ళ ఆలోచనా తీరు ఎలా మారిపోతుందో గమనించొచ్చు

# నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన

పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెల్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు. చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

# డీసీసీబీ బ్యాంకు సేవలు రైతులు వినియోగించుకోవాలి - బ్యాంకు మేనేజర్

చండూర్ జనవరి 11 (శాసనసభ న్యూస్): నల్లగొండ జిల్లా సహకార బ్యాంక్ లిమిటెడ్ నల్లగొండ చండూరు బ్రాంచ్ ఖాతాదారులు, బ్యాంకు వారి ఆర్థిక అక్షరాస్యత సమ్మేళన సభ బ్రాంచ్ మేనేజర్ అనుముల భరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతులు హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి నేరెళ్ల ప్రభుదాస్ మాట్లాడుతూ మన చండూరు మండలంలో ఉన్నటువంటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవల, యూనియన్ బ్యాంక్ సేవల, తెలంగాణ నాగార్జున గ్రామీణ బ్యాంక్ సేవల కంటే నూతనముగా డీసీసీబీ బ్యాంకు వారు రైతులకు అందుబాటులో ఉండి లోన్లు త్వరితగతిన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. చండూరు బ్రాంచ్ లో ఉన్నటువంటి మేనేజర్ అనుముల భరత్ కుమార్, వారి సిబ్బంది గోల్డ్ లోన్ విషయంలో గానీ రైతుల విషయంలో గానీ చురుకైన సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి విష్ణువర్ధన్, చంద్రమౌళి, బ్యాంక్ సిబ్బంది, చండూరు, మర్రిగూడెం మండల రైతులు అనేకులు హాజరయ్యారు.






# బంగ్లాదేశ్ సాయుధ మూకల స్మగ్లింగ్ యత్నాలు.

## -భగ్నం చేసిన సరిహద్దు బలగాలు

మాల్దా: బంగ్లాదేశ్‌కు చెందిన సాయుధ మూకల స్మగ్లింగ్ యత్నాలను భారత్ సైన్యం భగ్నం చేసింది. శనివారం తెల్లవారు జామున 2.10 సమయంలో దాదాపు 15–20 మంది సాయుధులు భారత్‌లోకి చొరబడే ప్రయత్నం చేశారు. పసిగట్టిన సరిహద్దు భద్రతా సిబ్బంది వారిని పలుమార్లు హెచ్చరించినా వినిపించుకోకుండా సరిహద్దు వైపు దూసుకొచ్చారు. జవాన్ల కళ్లు బ్కెర్లు కమ్మేలా అత్యంత శక్తివంతమైన కాంతిని ప్రసరించే హై బీమ్ ఫ్లాష్‌ల్కెట్లను వినియోగించారు. అంతలోనే జవాన్లపై మారణాయుధాలతో దాడికి దిగారు. తొలుత వారిని భయపెట్టేందుకు జవాన్లు రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. అయినా వెనక్కి తగ్గకపోవడంతో ఆత్మరక్షణ కోసం బీఎస్ఎఫ్ సిబ్బంది కూడా ప్రతిదాడి చేశారు. దీంతో వారంతా తోకముడుచుకొని తిరిగి బంగ్లాదేశ్‌వైపు పారిపోయారు. అనంతరం ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా.. 572 సీసాల ఔషధాలు,హైబీమ్ ఎ÷%–%లాష్‌ల్కెట్లు, ఆయుధాలు లభ్యమయ్యాయి. ఈ మేరకు బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు ప్రకటన విడుదల చేశారు. మరోవైపు ముర్షీదాబాద్, మాల్దా జిల్లాల పరిధిలోని బంగ్లాదేశ్ సరిహద్దు గుండా అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించేందుకు బంగ్లాదేశీయులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ సిబ్బంది భగ్నం చేశారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ప్రవేశించేందుకు అవకాశమున్నందున నందన్‌పుర్, ఫార్జిపరా, హరినాథ్‌పుర్, చరియంత్‌పుర్ అవుట్‌పోస్టుల్లో భద్రతను బీఎస్ఎఫ్ మరింత కట్టుదిట్టం చేసింది.

# గురు నానక్ హెూమియోపతిక్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్లో వైట్ కోట్ సమర్పణ కార్యక్రమం

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 11** ఇబ్రహీంపట్నం గురు నానక్ హెూమియోపతిక్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్లో శనివారం వైట్ కోట్ సమర్పణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మెడికల్ విద్యార్థులకు వైట్ కోట్ దుస్తులు అందజేయడం జరిగింది. వైట్ కోట్ అనేది ఆరోగ్య రంగంలో సేవలు అందించే ప్రతి వైద్యునికి గుర్తింపు అని నమ్మకం, మరియు సమర్థత యొక్క చిహ్నంగా భావించబడుతుందని కార్యక్రమ నిర్వాహకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విద్యాసంస్థల వైస్ చైర్మన్ మరియు గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ శ్రీ గగన్ దీప్ సింగ్ కోహ్లీ పాల్గొని నూతన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ రంగంలో తమ కృషిని కొనసాగించాలని, విద్యార్థులు వైద్య విలువలు మరియు నైతిక బాధ్యతలను పెంచుకుంటూ తమ భవిష్యత్తు కార్యాచరణ చేసుకోవాలని ఈ వేదిక దానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ గురు నానక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ ఎస్ సాయిని గౌరవ అతిథిగా పాల్గొని ఈ రోజు జరిగిన వైట్ కోట్ సమర్పణ కార్యక్రమం మెడికల్ విద్యార్థులు జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టమని , వైట్ కోట్ దుస్తులు ధరించినప్పటినుండే విద్యార్థులు తమ వైద్య విద్య ప్రవర్తనలో మార్పులు చేసుకుంటారని చెపుతూ ఈ వేడుక ద్వారా వారు సమాజానికి సేవ చేసే బాధ్యతను, వైద్య విద్య పట్ల తమ నిబద్ధతను మరింత బలపరచుకుంటారని అలాగే తమ విద్యాసంస్థ విద్యార్థులకు ఉత్తమమైన విద్య అందించడంలో ఎంతో అంకితభావంతో పనిచేస్తోందని అలాగే నూతన వైద్య విద్యార్థులు సమాజానికి సేవ చేయడంలో కీలక పాత్ర పోషించాలని అయన సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో గురు నానక్ హెూమియో పతి మెడికల్ కాలేజీ హాస్పిటల్ ప్రిన్సిపాల్ సూపరింటెండెంట్ డాక్టర్



రేణుక బి. వై ఇతర విభాగ అధిపతులు విద్యార్థుల తల్లితండ్రులు హాజరయ్యారు.



# ఆందోళనకరంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

**అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఎండి జార్జివా వ్యాఖ్య**

న్యూఢిల్లీ: 2025లో భారత ఆర్థిక వ్యవస్థ గురించి అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాదిలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉన్నప్పటికీ, భారత్ విషయానికి వస్తే 'కొంచెం బలహీనంగా' ఉంటుందని అంచనా వేశారు. ఈ సంవత్సరం ప్రపంచం చాలా అనిశ్చితిని చూస్తుందని, ప్రధానంగా అమెరికా వాణిజ్య విధానంపై అనిశ్చితి ఉన్నట్లు జార్జివా చెప్పారు. 2025 సంవత్సరంలో ప్రపంచ వృద్ధి స్థిరంగా ఉండే అవకాశం ఉందని, ప్రాంతీయ వైవిధ్యాలు అందులో కనిపిస్తాయని ఆమె వార్షిక విలేడియా రౌండ్ టేబుల్ సమావేశంలో
అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ 2025 లో కొద్దిగా బలహీనపడవచ్చని జార్జివా ఆందోళన వ్యక్తం చేశారు. అయితే దీని గురించి ఇంకేవిరీ చెప్పలేదు. దీనిపై మరిన్ని వివరాలు ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై రాబోయే నివేదికలో ఇవ్వబడతాయని అన్నారు. అమెరికా మనం ఊహించిన దానికంటే చాలా మెరుగ్గా పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలో యూరోపియన్ యూనియన్ కొంచెం నిలబడిరదని, భారతదేశం కొంచెం బలహీనంగా ఉందని ఆమె అన్నారు. దీంతో పాటు బ్రెజిల్ కొంతవరకు అధిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటోందని ఆమె గుర్తు చేశారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, దేశీయ డిమాండ్‌కు కొనసాగుతున్న సవాళ్ల నుంచి ఒత్తిడిని ఎదుర్కొంటోందని జార్జివా అన్నారు. వారి అన్ని ప్రయత్నాలు ఉన్నప్పటికీ, తక్కువ ఆదాయ దేశాలు గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని చూపే పరిస్థితిలో ఉన్నాయని జార్జివా అన్నారు. ఈ క్రమంలో 2025లో ఆర్థిక విధానాలకు సంబంధించి చాలా అనిశ్చితి ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ పరిమాణం, పాత్రను దృష్టిలో ఉంచుకుని, రాబోయే పరిపాలన విధాన చర్యలు, ముఖ్యంగా సుంకాలు, పన్నులు, నియంత్రణ వంటివి ఉంటాయన్నారు. చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలపై అదనపు సుంకాలను విధించే ప్రణాళికలను డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. జనవరి 20న ఆయన అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సుంకాలను కీలక విధాన సాధనంగా ఉపయోగించాలనే తన ఉద్దేశాన్ని ఆయన బహిరంగంగా ప్రకటించారు. ఈ అనిశ్చితి వాణిజ్య విధానం ముందుకు సాగడానికి సంబంధించినదని జార్జివా చెప్పారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను మరింత పెంచుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రపంచ సరఫరా వ్యవస్థపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థలు అనిశ్చితికి గురవుతాయని ఎఓఈ మేనేజింగ్ డైరెక్టర్ అన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్లిన పట్నవాసులు

**జాతీయ రహదారులపై వాహనాల బారులు**

**టోల్‌గేట్ల వద్ద గంటలతరబడి క్యూలు**

**నగరం నుంచి ప్రత్యామ్నాయా మార్గాల్లో పంపించిన పోలీసులు**

**మెట్రో రైళ్లు ఫుల్..బస్టాండ్లు కిటకిట**

**హైదరాబాద్/విజయవాడ,శాసనసభ:** సంక్రాంతి **పండగ సందర్భంగా నగరవాసులు వాహనాల్లో** సొంతూళ్లకు క్యూకట్టడంతో.. దాదాపు అన్ని రూట్లలో ట్రాఫిక్ జామ్ ఏర్పడిరది. ఏటా ఇదేతంతు కనిపించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనికితోడు విజయవాడ రహదారిలో రిపేర్లు కూడా వాహనదారులకు పరీక్ష
పెట్టాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డెక్కడంతో ఆయా ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. శనివారం నుంచి సెలవులు ప్రారంభం కావడంతో ఇటు విజయవాడ, అటు వరంగ్ల, ఇటు నిజామాబాద్రూట్లలో రద్దీ పెరిగింది. సొంత కార్లలో బయలుదేరిన వారికి ట్రాఫక్ జామ్ చీకాకు తెప్పించింది. టోల్‌గేట్ల వద్ద కిలోవిరీటర్ల మేర వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో టోల్‌గేట్ల వద్ద రద్దీ లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను దారి మళ్లించారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో పండగ రద్దీ నివారణకు చర్యలు తీసుకున్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నగరవాసులు స్వగ్రామాలకు బయలుదేరారు. వరుస సెలవులు ఉండటంతో సొంతూళ్లకు తరలివెళ్లారు. మరోవైపు పండగకు వెళ్లే వారితో మెట్రో రైళ్లలో రద్దీ నెలకొంది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎల్బీనగర్, మియాపూర్, సికింద్రాబాద్, ఎంజీబీఎస్, జేబీఎస్ తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు మెట్రో రైళ్లలో ప్రయాణిస్తున్నారు. మియాపూర్, రాయదుర్గం, జేఎన్టీయూ, అవిరీర్‌పేట్, ఎంజీబీఎస్, పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్, ఎల్బీనగర్, ఉప్పల్ తదితర స్టేషన్ల వద్ద రద్దీ నెలకొంది. సంక్రాంతి సెలవులు వచ్చాయంటే చాలు సొంతూళ్లకు పయనమవుతారు. ఈ క్రమంలో.. హైదరాబాద్–విజయవాడ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ నుంచి పల్లెలకు వాహనాలు బారులు తీరాయి. ప్రతీసారి ఉన్నట్లే భారీ వాహనాల రద్దీతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. సంక్రాంతి సందర్భంగా సొంత ఊర్లకు పయనమైన వాహనాలతో టోల్ ప్లాజాల దగ్గర వాహనాల రద్దీ కొనసాగుతోంది. గత రాత్రి నుంచి ఇప్పటివరకు కూడా టోల్ గేట్స్ దగ్గర వాహనాల తాకిడి భారీగా ఉంది. జగ్గయ్యపేట దగ్గర చిలకల్లు, నందిగామ దగ్గర కీసర, గన్నవరం దగ్గర పొట్టిపాడు చెక్ పోస్టుల దగ్గర వాహనాల రద్దీ నెలకొంది. దీంతో సాధారణ రోజుల కంటే ఎక్కువ గేట్లను అందుబాటులో తెచ్చి వాహనాలను అనుమతి పంపిస్తున్నారు. రోజుకి సాధారణ రోజుల్లో 15 వేల వాహనాలు టోల్ గేట్ల నుంచి బయటకు వెళ్తుండగా.. ఇప్పుడు పండగ సీజన్ కావటంతో వాటి సంఖ్య 40,000 వరకు ఉంటుందని టోల్ గేట్ సిబ్బంది చెబుతున్నారు. వివిధ మార్గాల నుంచి వస్తున్న వాహనాలతో విజయవాడ నగరంలో ఫుల్ ట్రాఫిక్ జామ్ అవుతుంది.. ఇతర ప్రాంతాల నుంచి విజయవాడ వైపుకు వస్తున్న వాహనాలతో నగరంలోని ప్రధాన రహదారులు కిక్కిరిసి పోతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుపై రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. వారధి వైపు నుంచి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాల వాహనాలు నగరంలోకి వస్తున్నాయి. అదే విధంగా హైదరాబాద్ హైవే నుంచి నగరంలోకి వచ్చి ఉభయ గోదావరి, విశాఖ వైపుకు భారీగా వాహనాలు తరలి వెళ్తున్నాయి. దీంతో వేల సంఖ్యలో వాహనాలు నగరం లోకి రావటంతో ట్రాఫిక్ తో రోడ్లు నిండిపోయాయి. ప్రయాణికులతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం రద్దీ పెరిగింది. అబ్దులాపూర్‌మెట్ ఓఆర్ఆర్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి కొత్తగూడెం వరకు వాహనాలు నెమ్మదిగా కదిలాన్నాయి. చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. సిబ్బంది 10 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ వైపు వెళ్తున్న వారిని పంపిస్తున్నారు. హైదరాబాద్ వైపు వచ్చే వారిని 6 గేట్ల ద్వారా పంపిస్తున్నారు. చౌటుప్పల్ కూడలిలో అండర్‌పాస్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడిరది. ఆదివారం కూడా రద్దీ మరింత పెరుగుతుందనే అంచనాలున్నాయి. రద్దీ దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలను పోలీసులు సూచిస్తున్నారు. మరోవైపు ప్రయాణికులతో ఎంజీబీస్, జేబీఎస్, దిల్‌సుఖ్ నగర్ బస్టాండ్లు, ఎల్బీ నగర్ కూడలి రద్దీగా మారాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాలోని కీసర టోల్ఎ÷%–%లాజా వద్ద రద్దీ నెలకొంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. విజయవాడ వైపు వెళ్లే కార్లు, ఇతర వాహనాలతో నందిగామ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడిరది. వంతెన నిర్మాణం, అనుబంధ సర్వీస్ రోడ్డు నిర్మాణం కారణంగా రద్దీ పెరిగింది.





# ప్రభుత్వం డిపిఆర్‌ను ఆమోదించడం హర్షనీయం

## - బండ శ్రీశైలం

చండూర్ జనవరి 11 (శాసనసభ న్యూస్):
డిండి ప్రాజెక్టుకు డిపిఆర్ ఆమోదించడం హర్షనీయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం రోజు చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిండి ప్రాజెక్టుకు డి పి ఆర్ ఆమోదించాలని కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం ప్రకటించిందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఎంతోకాలంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఓటమి పాలయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు ప్రాంతంలో ఫ్లోరిన్ సమస్య అత్యధికంగా నెలకొన్నదని ఆయన అన్నారు. డి పి ఆర్ ఆమోదం వల్ల మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు భాగంగా రైతు భరోసా, రుణమాఫీ రైతు ఖాతాలో జమ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇల్లు లేని వారికి ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వికలాంగులకు వృద్ధాప్య పింఛన్లు, చేనేత కార్మికులకు,గీత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్నటువంటి నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమం చేయాలని, ఏ గ్రామాల్లో ప్రభుత్వ భూమి బంజారా ఉన్నాయో గుర్తించి, భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, సిపిఎం నాయకులు ఈరటి వెంకన్న, బల్లెం స్వామి, తదితరులు పాల్గొన్నారు

# దొంతం బుచ్చమ్మ దశదినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 11**
చింత పల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి మాతృమూర్తి బుచ్చమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు దశదినకర్మ సందర్భంగా దొంతం బుచ్చమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో సిరాజ్ ఖాన్, హరి నాయక్,రవి నాయక్ అంగిరేకుల నాగభూషణం, కొండూరు పవన్, నరసింహ్మారెడ్డి, మందుమూల హేమంతరావు,గుణమోని కొండల్ యాదవ్, మాజీ సర్పంచులు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ నాయక్, పున్న వెంకటేశ్వర్లు నియోజక వర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కెటిఆర్ లొట్టపీసు భాషను ప్రజలు గమనిస్తున్నారు

ఖమ్మం,జనవరి11(ఆర్ఎన్ఎ): కెటిఆర్ లొట్టపీసు భాషను ప్రజలు గమనిసతున్నారని, ఆయనకు ఎలా బుద్ధి చెప్పాలో వారికి తెలుసని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిఎంను తిడుతూ వాడుతున్న భాష ఆయన దిగజారుడు రాజకీయాన్ని సూచిస్తోందన్నారు. మా ప్రభుత్వం ఏ ఒక్కరి మీద కక్ష్యపూరితంగా చర్యలు చేపట్టడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కారు రేసింగ్ లో చట్టం తన పని తానే చేసుకుని పోతుంది.. కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డినీ లొట్టపీస్ ముఖ్యమంత్రి అన్నారు ఆయన బాషకు నమస్కారం.. ఆయన మాట్లాడే ప్రతి మాటను ప్రజలు గమనిస్తున్నారు.. విచారణ కాకుండా ఈ ప్రభుత్వం ఏ ఒక్కరినీ అరెస్టు చేయదు.. అది బండి సంజయ్ కి కూడ బాగా తెలుసు.. విచారణ లేకుండా ఈ ప్రభుత్వం ఎవరిని అరెస్ట్ చేయరు.. ఏసీబీ రంగంలోకి రాగానే ఈడీ ఎంటర్ వచ్చింది.. స్టేట్ గవర్నమెంట్ పొల్యూట్ అయిందంటే కేంద్ర ప్రభుత్వం కూడా ఈడీ కూడా ఎందుకు రంగంలోకి వచ్చింది.. అందులో అవినీతి జరిగిందని రుజువైంది కాబట్టి ఈడీ రంగంలోకి వచ్చింది అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేని వారు ఎవరో రెచ్చగొడితే వాళ్ల మాటలు విని మీరు అభద్రతకు లోనూ కావొద్దని చెప్పుకొచ్చారు. అలాగే, ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు హామీలను నెరవేరుస్తామని పేర్కొన్నారు. ఇక, రైతు బంధు ఇవ్వలేదని, ఇళ్లు ఇవ్వలేదని మాజీ ముఖ్యమంత్రి టీం దుష్ప్రచారం చేస్తుంటుంది.. వారి అసత్య ప్రచారాన్ని నమ్మవద్దు అని చెప్పారు. అలాగే, యోగ్యమైన భూమి ఉన్న వారందరికీ రైతుబంధు అందిస్తాం.. కానీ, రియల్ ఎస్టేట్ భూములకి మాత్రం ఒక్క రూపాయి కూడా ఈ ప్రభుత్వం చెల్లించదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇక, రైతు బంధు విషయంలో ఎవరు అభద్రతకు లోనూ కావొద్దు అందరికీ ప్రభుత్వ పథకాలు వస్తాయని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపుల్లో ప్రత్యర్థులు రెచ్చగొట్టే చర్యలకు మీరు లోనూ కావద్దు.. గత ప్రభుత్వంలో ఇల్లు కట్టి వదిలేసిన అన్ని ఇండ్లని పూర్తి చేసి ప్రజలకి అందిస్తాం.. మొదటి విడతగా 3,500 ఇస్తున్నాం.. గ్రామ కమిటీలో అర్హులైన వారికి ఇల్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.



## దూసుకుపోతున్న గేమ్‌ఛేంజర్

### మొదటిరోజే రూ.186 కోట్లకు పైగా వసూళ్లు

రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించి అలరించాడు. అయితే ఈ సినిమా తొలిరోజే రికార్డు కలెక్షన్లు అందుకుంది. మొదటిరోజు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.186 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ ఫీట్ సాధించిన టాప్ టెన్ ఇండియన్ సినిమాలలో గేమ్ ఛేంజర్ కూడా నిలిచింది. ఇక మొదటి రోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాలు చూసుకుంటే.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం మొదటి స్థానంలో ఉంది. ఈ చిత్రం ఫస్ట్ రోజు రూ.294 కోట్ల వసూళ్లను రాబట్టింది. పుష్ప తర్వాత రాజమౌళి ఆర్ఆర్ఆర్ (రూ.223 కోట్లు), బాహుబలి 2(రూ.214 కోట్లు) చిత్రాలు ఉన్నాయి.

## ఆ నొప్పులు సరదాగా ఉంటాయ్ : సమంత



టాలీవుడ్ హీరోయిన్ సమంత.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. తనకు సంతోషం కలిగినా, బాధ కలిగినా.. ప్రతీ విషయాన్ని ఆమె తన అభిమానులతో సోషల్ మీడియాలో పంచుకుంటుంది. అలానే తాజాగా సమంత సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల తాను చికెన్ గున్యా వ్యాధి బారిన పడినట్లు సమంత తెలిపింది. అయితే ప్రస్తుతం ఆ వ్యాధి నుంచి కోలుకుంటున్నట్టు ఆమె వెల్లడించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ జిమ్‌లో వర్కౌట్స్ చేస్తున్న ఓ వీడియోను సమంత్ షేర్ చేసింది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పులు నుంచి కోలుకోవడం అనేది చాలా ఫన్‌గా ఉంటుందంటూ ఆ బ్యూటీ రాసుకొచ్చారు. సమంత త్వరగా కోలుకోవాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. గతంలో సమంత మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. ఖుషి మూవీ టైమ్‌లో తాను ఈ వ్యాధి బారిన పడినట్లు ఆమె తెలిపింది. అప్పట్నుంచి తన ఆరోగ్యం క్షీణించిందని చెప్పింది. మయోసైటిస్ చికిత్స కోసం మెడిసిన్స్, ఆయుర్వేదం, భూటాన్‌లో ప్రకృతి వైద్యం ఇలా రకరకాల పద్ధతుల్ని సమంత ప్రయత్నించింది.

## స్పీడుమీదున్న నేషనల్ క్రష్‌కు సడన్ బ్రేక్

ఈ గాయం వల్ల కొంత కాలం షూటింగ్‌కు దూరమైనప్పటికీ, త్వరలోనే ఆమె తిరిగి సెట్స్‌పై అడుగుపెట్టనుంది. గత ఏడాది ఆమె గ్యాప్ లేకుండా షూటింగ్స్ లలో పాల్గొంది. సౌత్ ఇండస్ట్రీలో తన అందం, నటనతో తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ అందుకున్న హీరోయిన్ రష్మిక మందన్న. ఆమె టాలెంట్ వర్కింగ్ స్టైల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 'కిరాక్ పార్టీ'తో ప్రారంభమైన ఆమె సినీ ప్రయాణం తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లోకి విస్తరించింది. 'గీత గోవిందం'తో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైన రష్మిక, 'సరిలేరు నీకెవ్వరు' 'భీష్మ' 'పుష్ప' లాంటి బ్లాక్‌బస్టర్ సినిమాలతో తన క్రేజ్‌ను మరింత పెంచుకుంది. తాజాగా 'పుష్ప 2'తో ఏకంగా పాన్ ఇండియా రేంజ్ లో బిగ్ సక్సెస్ అందుకుంది. 'పుష్ప 2' చిత్రంతో రష్మిక మాస్ ఆడియన్స్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసింది. అల్లు అర్జున్‌తో కలిసి నటించిన ఈ సినిమాలో ఆమె పాత్ర అందరినీ ఆకట్టుకుంటోంది. సాంగ్స్ లో కూడా అమ్మడు తన టాలెంట్ గ్లామర్ ను మరింత బలంగా హైలెట్ చేసింది. మొత్తానికి పాన్ ఇండియా రేంజ్‌లో తన గుర్తింపు పెంచుకుంది. ఈ సినిమా సక్సెస్ తరువాత రష్మిక పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. ఇప్పుడు రష్మిక హిందీలో సల్మాన్ ఖాన్ సరసన నటిస్తున్న 'సికందర్' అనే సినిమాతో మరో లెవెల్ కు వెళ్లే ప్రయత్నం చేస్తోంది. ప్రముఖ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, కాజల్ అగర్వాల్, ప్రతీక్ బబ్బర్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఇక పుష్ప 2 అనంతరం మరింత స్పీడ్ లో ఉన్న రష్మికకు ఇటీవల గాయం వలన సడన్ బ్రేక్ పడింది. తాజా సమాచారం ప్రకారం, రష్మిక షూటింగ్‌లో పాల్గొనడానికి ముందే జిమ్‌లో తీవ్ర గాయం అయిందట. వైద్యుల సలహా మేరకు ఆమెకు తక్షణ విశ్రాంతి అవసరమని



చెబుతున్నారు. ప్రస్తుతం రష్మిక నెమ్మదిగా కోలుకుంటున్నట్లు సమాచారం. ఈ గాయం వల్ల కొంత కాలం షూటింగ్‌కు దూరమైనప్పటికీ, త్వరలోనే ఆమె తిరిగి సెట్స్‌పై అడుగుపెట్టనుంది. గత ఏడాది ఆమె గ్యాప్ లేకుండా షూటింగ్స్ లలో పాల్గొంది. ఇక ఇప్పుడు గాయంతో కొన్ని రోజుల పాటు రెస్ట్ తీసుకునే ఛాన్స్ వచ్చింది. సల్మాన్ ఖాన్, సాజిద్ నడియాద్వాల నిర్మాణ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా ఈద్ 2025కి గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. సల్మాన్ కూడా ఈ చిత్రంపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. రష్మిక చేతిలో ప్రస్తుతం తెలుగులో కూడా పలు ప్రాజెక్టులు ఉన్నాయి. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న 'కుబేర,' రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న లేడి ఓరియెంటెడ్ సినిమా, అలాగే హిందీలో మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌లో ఆమె నటించనుంది. ఈ ప్రాజెక్టులన్నీ రష్మికను బిజీగా ఉంచుతున్నాయి. సౌత్‌లోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా టాప్ హీరోయిన్‌గా రష్మిక స్థిరపడుతోంది. పుష్ప 2 క్రేజ్ తర్వాత ఆమె రెమ్యునరేషన్ కూడా అమాంతం పెరిగిం(

## ప్రభాస్ పెళ్లిపై రామ్ చరణ్ హింట్..



రెబల్ స్టార్ ప్రభాస్ పెళ్లి గురించి ఇప్పటికే తెరపైకి ఎన్నో ప్రచారాలు వచ్చాయి. అయితే, టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ గా ఉన్న ప్రభాస్ వివాహం గురించి ఆయన స్నేహితుడు, హీరో రామ్ చరణ్ హింట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. నందమూరి బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న అన్‌స్టాపబుల్ షోలో ప్రభాస్ పెళ్లి ప్రస్తావన వచ్చింది. ప్రభాస్ పరిణయం గురించి బాలయ్య ప్రస్తావించగా.. దీనిపై చెర్రీ స్పందిస్తూ పెళ్లి కూతురు ఎవరో చెప్పనప్పటికీ ఎక్కడివారో చెప్పారని టాక్. అమ్మాయి పశ్చిమ గోదావరి జిల్లా గణపవరంలో ఉంటారని చెప్పినట్లు తెలుస్తోంది. ఇక ఈ సెలబ్రిటీ టాక్ షోలో గేమ్ ఛేంజర్ మూవీ ప్రచారంలో భాగంగా గ్లోబల్ స్టార్ సందడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఎపిసోడ్ తొలిభాగం ఈ నెల 8న ప్రసారమైంది. ఇందులో చెర్రీ పలు విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన గారాలపట్టి క్లీంకార గురించి చాలా బాగా మాట్లాడారు. ఆమె ముఖాన్ని ఎప్పుడు రివీల్ చేస్తారనే బాలయ్య ప్రశ్నకు మెగా పవర్ స్టార్ బదులిచ్చారు. ఎప్పుడైతే క్లీంకార తనను నాన్న అని పిలుస్తుందో అప్పుడు ప్రపంచానికి ఆమె ముఖాన్ని చూపిస్తానని చెప్పుకొచ్చారు. కాగా, పూర్తి ఎపిసోడ్ సంక్రాంతి కానుకగా ఈ నెల 14న ప్రసారం కానుంది. ఇందులో ప్రభాస్‌కు రామ్ చరణ్‌తో బాలయ్య ఫోన్ చేయించారు. అలాగే తన ఇద్దరూ స్నేహితులు హీరో శర్వానంద్, విక్కీతో కలిసి చరణ్ పాల్గొన్నారు.






## ఇంటికి వచ్చిన అభిమానులకు భోజనం పెట్టిన రామ్‌చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్ బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటి రోజే రూ.186 కోట్ల వసూళ్లను రాబట్టి రికార్డు సృష్టించింది. అయితే ఈ సినిమా ఇంతటి విజయం సాధించిన సందర్భంగా మెగా అభిమానులంతా కలిసి రామ్ చరణ్ ఇంటికి పోటెత్తారు. అభిమానుల రాకతో మెగా కంపౌండ్ మొత్తం సందడి సందడిగా మారింది. రామ్ చరణ్ కూడా తన భవనం పైన నుంచి అభిమానులను పలకరించాడు. అయితే ఎంతోదూరం నుంచి వచ్చిన అభిమానుల కోసం రామ్ చరణ్ భోజనం ఏర్పాటు చేశాడు. అభిమానులకు ఏం కావాలో దగ్గరుండి చూసుకోమని రామ్ చరణ్ తన సిబ్బందికి చెప్పినట్లు తెలుస్తుంది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## సౌత్ వాళ్లు ఆ పనైనా మానిస్తేరు కానీ.. సినిమాలు చూడటం మానరు : రాశిఖన్నా



'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కోలుస్తారు. సినిమా విడుదల అప్పుడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకోచ్చింది.



## రొమాంటిక్ జోడీ మరోసారి చెలరేగేలా!

ఆశీకీ -2 తో ఆదిత్యరాయ్ కపూర్-శ్రద్ధా కపూర్ జోడీ ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క హిట్ ఇద్దరికీ కొత్త ఇమేజ్ ని తీసుకొచ్చింది. ఆశీకీ -2 తో ఆదిత్యరాయ్ కపూర్-శ్రద్ధా కపూర్ జోడీ ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క హిట్ ఇద్దరికీ కొత్త ఇమేజ్ ని తీసుకొచ్చింది. మ్యూజికల్ లవ్ స్టోరీలో ఎన్నో ఎమోషన్స్ తో దర్శకుడు మోహిత్ సూరి ఆవిష్కరించిన తీరుకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అటుపై ఆ కాంబినేషన్ లోనే ఒకే జాను అంటూ మరో చిత్రం కూడా రూపొందిన సంగతి తెలిసిందే. అయితే ఇది ఆశీకీ-2 రేంజ్ లో సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ముచ్చటగా మూడవ సారి ఈ త్రయం చేతులు కలుపుతుంది. అదిత్యరాయ్ కపూర్- శ్రద్ధ కపూర్ తో మోహిత్ సూరి మరో చిత్రానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఇది కూడా రొమాంటిక్ లవ్ స్టోరీ అని సమాచారం. ప్రస్తుతం సూరి స్టోరీ పనుల్లోనే బిజీగా ఉన్నారట. కథలో ఆశీకీ -2 ను మించి బలమైన ఎమోషన్ ఉంటుందని లీకులందుతున్నాయి. మ్యూజికల్ గానూ చిత్రాన్ని నెక్స్ట్ లెవల్లో ఉంచే చిత్రమవుతుందంటున్నారు. దీనిలో భాగంగా ఆశీకీ-2 కి పనిచేసిన సంగీత దర్శకుల్నే తీసుకుంటున్నారట. జీతూ గంగూలీ, మిథూన్, అంకిత్ తివారీ ముగ్గురు ఈ సినిమాకి సంగీతం అందించారు. నేపథ్య సంగీతాన్ని రాజ్ సింగ్ అందించారు. మోహిత్ సూరి ఇప్పుడు ఇదే టీమ్ తో ముందుకెళ్తున్నారట. ప్రాజెక్ట్ కి సంబంధించిన వివరాలు అతి త్వరలోనే వెల్లడించనున్నారని సమాచారం. ఏక్ విలన్ రిటర్న్స్ తర్వాత మోహిత్ సూరి ఇంత వరకూ కొత్త సినిమా పట్టాలెక్కించలేదు. ఏక్ విలన్ కూడా భారీ విజయం సాధించలేదు. దీంతో మూడేళ్ల గ్యాప్ అనంతరం మళ్లీ కొత్త ప్రాజెక్ట్ తో లైన్ లోకి వచ్చారు. కపూర్ జోడీ తో సినిమా కావడంతో అంచనాలు పీక్స్ కి చేరుతున్నాయి. స్త్రీ2 తో శ్రద్ధా కపూర్ ఇటీవల మరో భారీ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ఈ విజయంతో అమ్మడి స్టార్ డమ్ రెట్టింపు అయింది. పారితోషికం భారీగా పెంచేసింది. మరి మోహిత్ సూరి లవ్ స్టోరీకి ఎంత ఛార్జ్ చేస్తుందో చూడాలి. పైగా ఈ సినిమాలో రొమాంటిక్ సన్నివేశాల్లోనూ నటించాల్సి ఉంటుంది. వీటన్నింటికి ఎంత లెక్క కడుతుందో చూడాలి

